

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290




ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 99 వెల : 4 పేజిలు : 08 శుక్రవారం 07 - 08 - 2026

### రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల

# ‘గోబర్ధన్’ పథకం

- పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు పెరగనున్న డిమాండ్
- సీబీజీ ఉత్పత్తిని పది రెట్లు పెంచే లక్ష్యం
- సీబీజీకి ప్రభుత్వం మద్దతుతో స్థిర ధర
- కొత్త బయోగ్యాస్ ప్లాంట్లకు రూ.2 కోట్ల వరకు సాయం
- గ్రామీణ ఉపాధి, పెట్టుబడులకు ఊతం



**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 06 :** వ్యవసాయ అవశేషాలు, పశువుల వ్యర్థాలతో అదనపు ఆదాయం పొందేలా రైతులకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అవకాశం కల్పించింది. బయోగ్యాస్ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.23,731 కోట్ల వ్యయంతో ‘గోబర్ధన్’ జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. 2026-27 నుంచి 2035-36 వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. దేశీయంగా ‘కంప్రెస్డ్ బయోగ్యాస్’ (సీబీజీ) ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. రైతుల నుంచి సేకరించే పశువుల పేడ, - మిగతా 2 లో

### దేశవ్యాప్తంగా

# ‘క్యా బోల్తీ పబ్లిక్?’



- కొత్త ఉద్యమానికి కాక్రోచ్ పార్టీ శ్రీకారం
- సెప్టెంబర్ నుంచి ‘క్యా బోల్తీ పబ్లిక్?’ ప్రచారం
- దేశవ్యాప్తంగా ప్రజలతో నేరుగా సంభాషణ
- ఎన్నికలకు దూరంగా ఉంటామని స్పష్టీకరణ

**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 06 :** జంతర్‌మంతర్‌లో నీట్ ప్రశ్నాపత్రం లీక్‌లపై చేపట్టిన ఆందోళనల తర్వాత దేశవ్యాప్తంగా ప్రజల్లోకి వెళ్లాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్ణయించింది. సెప్టెంబర్ నుంచి ‘క్యా బోల్తీ పబ్లిక్?’ పేరుతో దేశవ్యాప్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే ప్రకటించారు. ఛత్రపతి - మిగతా 2 లో



2 లో..

### తీవ్ర ఎండలకు కుక్క మాంసం సూప్ తాగండంటున్న ఉత్తర కొరియా

- తీవ్ర ఎండల వేళ ఉత్తర కొరియా కొత్త సూచన
- ప్రజలను కుక్క మాంసం సూప్ తాగండంటున్న ఉత్తర కొరియా
- కుక్క మాంసం సూప్ తాగాలని అధికారిక మీడియా సలహా
- శరీరానికి శక్తినిస్తుందనే సంప్రదాయ నమ్మకం
- దీనికి శాస్త్రీయ ఆధారాలు లేవన్న నిపుణులు

### డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ విశాఖపై ప్రపంచ దిగ్గజాల చూపు



**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 06 :** భారత్ డేటా సెంటర్ రంగంలో వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా సెంటర్ కేంద్రాల్లో ఒకటిగా నిలిచింది. విశాఖపట్నం భారీ - మిగతా 2 లో

- విశాఖపై పెరుగుతున్న పెట్టుబడిదారుల ఆసక్తి
- నైట్ ఫ్రాంక్ నివేదికలో ముంబయికి ప్రపంచ టాప్-15లో చోటు
- హైదరాబాద్‌కు భారీ ప్రాజెక్టుల వరుస
- విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల అవకాశాలు
- క్లౌడ్, ఏఐతో పెరుగుతున్న డిమాండ్
- భారత్‌కు బలపడుతున్న గ్లోబల్ గుర్తింపు



### పోలవరం-బనకచర్లకు

# కేంద్రం బ్రేక్

- ఏపీ ప్రతిపాదన వెనక్కి
- పర్యావరణ ప్రతిపాదనను వెనక్కి పంపిన కేంద్రం
- ఈఏసీ నివేదికల ఆధారంగా నిర్ణయం
- ట్రిబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలు
- పొరుగు రాష్ట్రాల ఆందోళనలను గుర్తుచేసిన కేంద్రం
- సీడబ్ల్యూసీ అనుమతులు తప్పనిసరని సూచన
- వివాదాల తర్వాతే కొత్త దరఖాస్తు పంపాలని హితవు

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 06 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రతిపాదించిన - మిగతా 2 లో

### మహిళల భద్రతపై

# చట్టసవరణ

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఈనెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభం
- అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు
- మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రులతో పలు కీలక అంశాలపై సీఎం చర్చ



**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 06 :** ఈనెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత సహచర మంత్రులతో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటిని సమర్థంగా వినియోగించుకుంటూ తాగునీటి ఎద్దడిని అధిగమించాలని, ఆ తర్వాత ప్రాధాన్యతగా పశుగ్రాసం కొరత లేకుండా - మిగతా 2 లో

### ఆంధ్రప్రదేశ్‌కు మరో రెండు ఎయిమ్స్ ఇవ్వండి



- కేంద్రానికి జనసేన ఎంపీ విజ్ఞప్తి
- రాయలసీమ, ఉత్తరాంధ్రలో ఒక్కోటి ఏర్పాటు చేయాలని ప్రతిపాదన
- మంగళగిరి ఎయిమ్స్‌ను మరింత అభివృద్ధి చేయాలని కోరిన ఎంపీ
- కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాకు వినతిపత్రం సమర్పణ

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 06 :** ఆంధ్రప్రదేశ్‌కు మరో రెండు అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలను (ఎయిమ్స్) మంజూరు చేయాలని జనసేన పార్టీ రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ఒక్కోటి చొప్పున వీటిని ఏర్పాటు చేయడంతో పాటు, ప్రస్తుతం మంగళగిరిలో - మిగతా 2 లో

### రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా ‘జై తెలంగాణ’ అనలేదు



- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు
- తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నారన్న హరీశ్
- కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్య

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 06 :** సిద్దిపేటలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం, - మిగతా 2 లో



### హైదరాబాద్ వాసులకు చల్లని కబురు

- హైదరాబాద్‌లో శనివారం వరకు ఉరుములతో కూడిన వర్షాలు
- ప్రస్తుతం 12 శాతంగా ఉన్న వర్షపాతం లోటు తగ్గే అవకాశం
- తెలంగాణ వ్యాప్తంగా సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదు
- కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా అదనపు వర్షపాతం

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 06 :** హైదరాబాద్‌వాసులకు భారత వాతావరణ శాఖ ఊరటనిచ్చే వార్త అందించింది. శనివారం వరకు హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలుల - మిగతా 2 లో

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఆగస్టు 15న రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ
- సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం
- డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు



**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 06 :** తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనుంది. సంగారెడ్డి వేదికగా జరగనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పంపిణీని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం వివరాలను నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి - మిగతా 2 లో

# సంపాదకీయం

## స్మార్ట్ సిటీకి స్మార్ట్ ప్రణాళిక అత్యవసరం

(హెచ్.ప్రతాప్)



ఆసియాలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న మహానగరాల్లో హైదరాబాద్ ఒకటి. సమాచార సాంకేతిక రంగం, ఔషధ పరిశ్రమ, స్టార్టప్ ఎకోసిస్టమ్, ప్రపంచస్థాయి పెట్టుబడులతో దేశంలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న నగరంగా గుర్తింపు పొందింది. స్మార్ట్ సిటీ దిశగా దూసుకుపోతున్న హైదరాబాద్‌కు స్మార్ట్ మౌలిక వసతులు, శాస్త్రీయ పట్టణ ప్రణాళిక కూడా అదే స్థాయిలో ఉండాలి. అయితే ప్రతి భారీ వర్షానికి నగరం స్తంభించిపోవడం, రోడ్లు జలమయం కావడం, ట్రాఫిక్ గంటల తరబడి నిలిచిపోవడం, నాలాలు పొంగిపొర్లడం వంటి దృశ్యాలు నగర ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయి.ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఎల్‌బీనగర్, సరూర్‌నగర్, ఉప్పల్, బేగంపేట, చాంద్రాయణగుట్ట తదితర ప్రాంతాలు నీటమునిగాయి. అనేక ప్రధాన రహదారులపై భారీగా నీరు నిలిచిపోవడంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విపత్తు స్పందన బృందాలు, ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగినప్పటికీ, నగరంలో ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతం కావడం ఆందోళన కలిగిస్తోంది.హైదరాబాద్ వేగంగా విస్తరించినా, వర్షపు నీటి పారుదల వ్యవస్థ ఆ వేగానికి అనుగుణంగా అభివృద్ధి చెందలేదు. జనాభా, వాహనాలు, భవనాలు, వాణిజ్య సముదాయాలు అనేక రెట్లు పెరిగినా స్టార్మ్ వాటర్ డ్రైన్లు, నాలాలు, కల్వర్టులు, సహజ నీటి ప్రవాహ మార్గాలు తగిన స్థాయిలో విస్తరించలేదు. అనేక ప్రాంతాల్లో కాలువలు పూడికతో నిండిపోవడం, చెత్త పేరుకుపోవడం, నాలాలపై ఆక్రమణలు, చెరువుల విస్తీర్ణం తగ్గిపోవడం, వర్షపు నీటి సహజ మార్గాలు మూసుకుపోవడం ముంపునకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావంతో స్వల్ప సమయంలో అత్యధిక వర్షపాతం నమోదవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. కాబట్టి గత శతాబ్దపు ప్రమాణాలతో రూపొందించిన డ్రైనేజీ వ్యవస్థ నేటి పరిస్థితులకు సరిపోదు. ప్రపంచస్థాయి నగరాలు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులను నిర్మించుకుంటాయి. హైదరాబాద్ కూడా అదే దిశగా ముందుకు సాగాలి. స్మార్ట్ సిటీ అంటే కేవలం డిజిటల్ సేవలు, ఐటీ కంపెనీలు, ఎత్తైన భవనాలు మాత్రమే కాదు; ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే స్థిరమైన మౌలిక వసతులు కూడా అంతే ముఖ్యమైనవి.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఘంఛ్), హెచ్‌ఎండీఏ, హైడ్రా, జలమండలి, ట్రాఫిక్ పోలీసులు, రెవెన్యూ శాఖలు పరస్పర సమన్వయంతో శాశ్వత కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ప్రతి వర్షాకాలానికి ముందే నగరంలోని స్టార్మ్ వాటర్ డ్రైన్లు, నాలాలు, కల్వర్టులు, అండర్‌పాస్‌లను శాస్త్రీయంగా పరిశీలించి పూడిక తొలగింపు పనులు పూర్తిచేయాలి. నగరమంతటికీ సమగ్ర స్టార్మ్ వాటర్ డ్రైనేజీ మాస్టర్ ప్లాన్ రూపొందించి, భవిష్యత్తు 30--40 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంచాలి.పదేపదే ముంపునకు గురవుతున్న ప్రాంతాలను శాశ్వత ఫ్లడ్ హాట్‌స్పాట్ లను గుర్తించి ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టాలి. నాలాలపై అక్రమ నిర్మాణాలను తొలగించడం, చెరువులను అనుసంధానించడం, వర్షపు నీటి నిల్వ వ్యవస్థలను విస్తరించడం, కొత్త నిర్మాణాలకు వర్షపు నీటి నిర్వహణ ప్రణాళికను తప్పనిసరి చేయడం అవసరం. సెన్సార్ ఆధారిత నాలాల పర్యవేక్షణ, కృత్రిమ మేధస్సుతో వరద అంచనాలు, రియల్‌టైమ్ హెచ్చరికలు, ఆటోమేటెడ్ పంపింగ్ స్టేషన్లు, డిజిటల్ ట్రాఫిక్ మళ్లింపు వంటి ప్రపంచస్థాయి సాంకేతిక పరిష్కారాలను అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది.ప్రతి భారీ వర్షం వల్ల ట్రాఫిక్ స్తంభించడం కేవలం ప్రయాణ అసౌకర్యం మాత్రమే కాదు. ఉత్పాదక సమయం వృథా అవుతుంది, ఇంధన వినియోగం పెరుగుతుంది, అత్యవసర వైద్య సేవలు ఆలస్యమవుతాయి, పెట్టుబడిదారుల ముందు నగర ప్రతిష్ఠ దెబ్బతింటుంది. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు ఇది తగిన పరిస్థితి కాదు.హైదరాబాద్ ప్రపంచ పటంలో నిలిచిన నగరం. భవిష్యత్తులో ఆసియాలోని అగ్రశ్రేణి మహానగరాలతో పోటీపడాలంటే ప్రపంచస్థాయి మౌలిక వసతులు తప్పనిసరి. ప్రతి వర్షం తర్వాత సమస్యలను పరిష్కరించడం కాకుండా, ప్రతి వర్షాన్ని ముందుగానే అంచనా వేసి తట్టుకునే నగరాన్ని నిర్మించడమే నిజమైన స్మార్ట్ సిటీ లక్షణం. స్మార్ట్ నగరానికి స్మార్ట్ పాలన, స్మార్ట్ ప్రణాళిక, ప్రపంచస్థాయి మౌలిక వసతులు అనివార్యం. హైదరాబాద్ ఆ దిశగా మరింత వేగంగా అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైంది.

# మహిళల భద్రతపై చట్టసవరణ



**మొదటిపేజీ తరువాయి -** చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు.ఈనెల 17, 18, 19, 20 తేదీల్లో 4 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం తెలిపారు. గత పాలకులు దిశ చట్టం పేరుతో ప్రజల్ని మోసగించి, కేవలం ఉత్తుత్తి పోలీస్ స్టేషన్లు, వాహనాలతో హంగామా చేశారని మహిళల భద్రతకు తీసుకున్న చర్యలు శూన్యమని మండిపడ్డారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళల భద్రత కోసం సమగ్రంగా చట్టసవరణ చేసి, మరింత పటిష్టంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఆస్తుల వేలంతో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం : అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారుల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎక్కడికక్కడ ఆస్తులను వేలం వేసి బాధితులకు త్వరగా న్యాయం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో క్వాంటం వ్యాలీ ఫంక్షనింగ్ డిసెంబర్ లేదా జనవరిలో ప్రారంభమవుతుందని సీఎం వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభ ఘట్టాన్ని ప్రతి ఒక్కరూ సెంటిమెంటల్‌గా ఓన్ చేసుకున్నారని, అక్కడ సముద్రం మీదుగా విమానాలు వచ్చి రన్ వేపై దిగడం ప్రయాణికులకు ఒక గొప్ప అనుభూతినిస్తుందని చెప్పారు.తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో నిన్న (బుధవారం) అడవి పందులు పొలాల్ని నాశనం చేసిన తరహాలో గొడ్డలి పార్టీ శ్రేణులు వ్యవహరించారని సీఎం ధ్వజమెత్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్ట గొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్రపటాలు పగలకొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసి పరామర్శ ముసుగు తగిలించుకున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవు తున్నారని, ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నారని సీఎం ధ్వజమెత్తారు. మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లు మందు తాగించి తరలిస్తున్నారని, గంజాయి బ్యాచ్‌ని జెన్-జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందన్నారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని మంత్రులకు సీఎం సూచించారు.ఆక్వా రైతులకు ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ అనే తేడా లేకుండా రూ.11 వందల కోట్ల విద్యుత్ రాయితీలు ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించామనే అసూయతోనే వైఎస్సార్సీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసుల్ని న్యాయస్థానాలు కొట్టేసి చివాట్లు పెడుతున్నా బుద్ధి మార్చుకో వట్లేదన్నారు. ఈనెల 13న సీడ్ యాక్సిస్ రహదారి ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. దుబాయ్ ఐ-వీల్ 250 మీటర్ల ఎత్తులో ప్రపంచంలో పెద్దదిగా ఉందని, అమరావతి ఐ-వీల్ అంతకంటే పెద్దదిగా ఉండాలన్నారు.మంత్రి నారాయణ రాజధాని నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. సీడ్ యాక్సిస్ రహదారి ప్రారంభించిన తర్వాత అదే రహదారిపై సీఎం ఎమ్మెల్యే క్వార్టర్స్ వరకూ ప్రయాణిస్తారని, అక్కడే ఎమ్మెల్యే క్వార్టర్ల తాళాలను ముఖ్యమంత్రికి అప్పగిస్తామని చెప్పారు. దసరా పండుగ నాటికి మంత్రుల విల్లాల నిర్మాణం కూడా పూర్తవుతుందని నారాయణ తెలిపారు. మంత్రుల విల్లాల కేటాయింపు బాధ్యతను సాధారణ పరిపాలనా శాఖ (జీఏడీ)కి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్వార్టర్ల కేటాయింపును అసెంబ్లీ స్పీకర్ కార్యాలయానికి అప్పగిస్తామని నారాయణ వెల్లడించారు.మరోవైపు కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన '2047 వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను 'స్వర్ణాంధ్ర విజన్ 2047' ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## పోలవరం-బనకచర్లకు కేంద్రం బ్రేక్

**మొదటిపేజీ తరువాయి -** పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్‌మెంట్ అసెస్‌మెంట్ కమిటీ (ఈఏసీ) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన, నీటి వినియోగ ప్రతిపాదనలు విరుద్ధంగా ఉన్నాయనే అభ్యంతరాలు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉందనే అంశాన్ని కూడా ఈఏసీ పరిగణనలోకి తీసుకుంది.ప్రాజెక్టుకు ముందు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ద్వారా వరద జలాల లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని కేంద్రం సూచించింది. అంతర్రాష్ట్ర వివాదాలు పరిష్కరించిన తర్వాతే పర్యావరణ అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని స్పష్టం చేసింది.రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద జలాలను రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సుమారు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే కేంద్రం తొలి దశలోనే ప్రతిపాదనను వెనక్కి పంపడంతో ప్రాజెక్టు ముందడుగు తాత్కాలికంగా నిలిచిపోయింది.

## దేశవ్యాప్తంగా 'క్యా బోలీ పబ్లిక్?'

**మొదటిపేజీ తరువాయి -** శంభాజీనగర్‌లో జరిగిన రెండు రోజుల జాతీయ కోర్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత దీప్కే మీడియాతో మాట్లాడారు. విద్యార్థులు, యువత, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.దేశంలో విద్య పూర్తిగా వ్యాపారంగా మారిందని దిప్కే విమర్శించారు. మొదటి తరగతి ప్రవేశానికే రూ.లక్షల ఫీజులు, భారీ విరాళాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మధ్యతరగతి, ఉద్యోగ కుటుంబాలు పిల్లలను చదివించడం భారంగా మారిందన్నారు. ఉన్నత విద్య, కోచింగ్ పేరుతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్య ప్రతి ఒక్కరి హక్కని, అది అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ అక్రమాలపై జరిగిన ఆందోళనల్లో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారని దిప్కే గుర్తుచేశారు. దేశంలో నిరుద్యోగం కూడా అత్యంత కీలక సమస్యగా మారిందన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘంపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటోందని వ్యాఖ్యానించారు. అధికారాన్ని ప్రశ్నించే స్వతంత్ర పాత్రను మీడియా పోషించాలని కోరారు.సీజేపీ ఎన్నికల్లో పోటీ చేయదని, ప్రజల హక్కుల పరిరక్షణ, పాలనలో సంస్కరణల కోసం ఒత్తిడి తెచ్చే శక్తిగా పనిచేస్తుందని దిప్కే స్పష్టం చేశారు.

## తీవ్ర ఎండలకు కుక్క మాంసం సూప్ తాగండంటున్న ఉత్తర కొరియా

**మొదటిపేజీ తరువాయి -** ఉత్తర కొరియాలో తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ఓ సూచన ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. శరీరానికి శక్తినిస్తూ వేడి ప్రభావాన్ని తగ్గిస్తుందని చెబుతూ కుక్క మాంసంతో చేసిన సూప్ తాగాలని అక్కడి అధికారిక మీడియా ప్రజలకు సూచించింది.ఉత్తర కొరియాలో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ వరకు చేరే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారిక పత్రిక రోడాంగ్ సిన్మున్ సూచించింది. పుచ్చకాయ, దోసకాయ, పెసర, చేపల గంజి, ఎర్ర కందిపప్పు సూప్‌తో పాటు కుక్క మాంసం సూప్ కూడా వేసవిలో ఆరోగ్యానికి మంచిదని పేర్కొంది.అక్కడి సంప్రదాయ విశ్వాసాల ప్రకారం ఈ సూప్ శరీరానికి శక్తినిచ్చి వేడి వల్ల కలిగే అలసటను తగ్గిస్తుందని భావిస్తారు. అయితే దీనికి శాస్త్రీయ ఆధారాలు లేవని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.ఉత్తర కొరియాలో కుక్క మాంసం సూప్‌ను ఎన్నో ఏళ్లుగా సంప్రదాయ ఆహారంగా ప్రోత్సహిస్తున్నారు. ప్రత్యేక రెస్టారెంట్లకు ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు కొన్ని ప్రాంతాల వంటకాలను సాంస్కృతిక వారసత్వంగా కూడా గుర్తించారు. ప్యాంగ్యాంగ్‌లో కుక్క మాంసం వంటల పోటీలు కూడా నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి.మరోవైపు దక్షిణ కొరియా మాత్రం దీనికి పూర్తిగా భిన్నమైన మార్గాన్ని ఎంచుకుంది. కుక్కల పెంపకం, వధ, మాంసం విక్రయాన్ని నిషేధిస్తూ 2024లో చట్టం తీసుకొచ్చింది. మూడేళ్ల గడువు తర్వాత 2027 ఫిబ్రవరి నుంచి ఆ నిషేధం పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది.



## రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా 'జై తెలంగాణ' అనలేదు



**మొదటిపేజీ తరువాయి -** సీఎం రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట ప్రాంతంతో జయశంకర్ కు ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తుచేసుకున్న ఆయన... కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ కల సాకారమైందని వ్యాఖ్యానించారు. నాడు ఉద్యమంలో ఏనాడూ పాల్గొనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని... రేవంత్ ఒక్కసారి కూడా 'జై తెలంగాణ' అని అనలేదని విమర్శించారు.గోదావరి నదీ జలాల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 380 టీఎంసీల నీటిని హక్కుగా సాధిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఒక్క ప్రాజెక్టుకూ అనుమతి తీసుకురాకపోగా సాధించుకున్న అనుమతులను కూడా రద్దు చేసేలా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండా రూపొందుతోందని మండిపడ్డారు.దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను పునఃసమీక్షించి రద్దు చేయాలనే అంశం అజెండాలోకి రావడం దుర్మార్గమన్నారు. ఏపీ నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుతో పాటు సమ్మక్క-సారక్క ప్రాజెక్టు 47 టీఎంసీల క్లియరెన్స్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఏపీ సర్కార్‌తో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్‌ఎంబీ అజెండాను మార్పించాలని, లేని పక్షంలో ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ వాసులకు చల్లని కబురు



**మొదటిపేజీ తరువాయి -** వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వర్షాలతో నగరంలో ప్రస్తుతం నెలకొన్న వర్షపాతం లోటు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు హైదరాబాద్‌లో సాధారణంగా 313.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కానీ, కేవలం 277.3 మి.మీ. మేర మాత్రమే కురిసింది. దీనివల్ల సుమారు 12 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. రాబోయే వర్షాలతో ఈ లోటు భర్తీ కావడంతో పాటు, రాష్ట్రంలోని జలాశయాల నీటి మట్టాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ గణాంకాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం దాదాపు సాధారణ స్థితిలోనే ఉంది. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 402.1 మి.మీ. కాగా, ఇప్పటివరకు 379 మి.మీ. నమోదైంది. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 581 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 442.6 మి.మీ. మాత్రమే. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనూ సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి.రానున్న రోజుల్లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన తాజా బులెటిన్‌లో పేర్కొంది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయవచ్చని అధికారులు అంచనా వేశారు.

# ఆంధ్రప్రదేశ్‌కు మరో రెండు ఎయిమ్స్ ఇవ్వండి

**మొదటిపేజీ తరువాయి -** ఉన్న ఎయిమ్స్‌ను మరింత అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డాను కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర విభజన తర్వాత దాదాపు ఐదు కోట్ల జనాభా ఉన్న ఏపీకి, భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ఒక్క ఎయిమ్స్ ఏమాత్రం సరిపోదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల ప్రజలు కార్డియాలజీ, క్యాన్సర్, న్యూరాలజీ, అవయవ మార్పిడి, అత్యవసర ట్రామా కేర్ వంటి ప్రత్యేక వైద్య సేవల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.గతంలో జమ్ముకశ్మీర్, బిహార్ వంటి రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఒకటి కంటే ఎక్కువ ఎయిమ్స్‌లను మంజూరు చేసిందని, అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌కు కూడా అవకాశం కల్పించాలని లింగమనేని రమేశ్ కోరారు. మంగళగిరి ఎయిమ్స్‌లో సమగ్ర క్యాన్సర్ కేంద్రం, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఇన్‌స్టిట్యూట్, న్యూరో సైన్సెస్, అడ్వాన్స్‌డ్ కార్డియాక్ కేర్ సెంటర్ వంటి అత్యాధునిక విభాగాలను ఏర్పాటు చేయాలని, అలాగే అదనపు పడకలు, బోధనా సిబ్బందిని కేటాయించాలని విన్నవించారు.

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు



**మొదటిపేజీ తరువాయి -** ఇప్పటికే ఆమోదించారని ఆయన తెలిపారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖల సమన్వయంతో రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు) ఈ పంపిణీని పర్యవేక్షిస్తారు. లబ్ధిదారుల తుది జాబితాలను సిద్ధం చేసి, పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.నూతనంగా రూపకల్పన చేసిన ఈ రేషన్ కార్డులు లామినేషన్‌తో డెబిట్ కార్డు తరహాలో సౌకర్యవంతంగా ఉంటాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న కార్డుల్లా కాకుండా, వీటిపై కుటుంబ సభ్యుల ఫొటోలు, పేర్లకు బదులుగా ఒక విశిష్ట సంఖ్య, బార్‌కోడ్ మాత్రమే ఉంటాయి. ఈ బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందవచ్చు. నూతనంగా అర్హత పొందిన కుటుంబాలకు సంపూర్ణ ఆహార భద్రత కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.

## డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ విశాఖపై ప్రపంచ దిగ్గజాల చూపు



**మొదటిపేజీ తరువాయి -** స్థాయి కొత్త డేటా సెంటర్ ప్రాజెక్టులకు ఆకర్షణీయ గమ్యంగా మారుతోంది. ఈ విషయాలు నైట్ ఫ్రాంక్ విడుదల చేసిన తాజా నివేదికలో వెల్లడయ్యాయి. ప్రపంచంలోని 36 ప్రధాన డేటా సెంటర్ మార్కెట్లపై నిర్వహించిన అధ్యయనంలో ముంబయి ఆపరేషనల్ సామర్థ్యం పరంగా 15వ స్థానంలో నిలిచింది. అభివృద్ధి దశలో ఉన్న ప్రాజెక్టుల జాబితాలో 11వ స్థానాన్ని దక్కించుకుంది. హైదరాబాద్ ప్రస్తుతం 151 మెగావాట్ల సామర్థ్యంతో 27వ స్థానంలో ఉన్నా, 2.2 గిగావాట్లకు పైగా అభివృద్ధి ప్రణాళికలతో 19వ స్థానంలో నిలిచి వేగంగా విస్తరిస్తున్న కేంద్రంగా గుర్తింపు పొందింది.చెన్నై ఆగ్నేయాసియా ఇంటర్నెట్ ట్రాఫిక్‌కు కీలక కేంద్రంగా బలపడుతుండగా, బెంగళూరు గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, పరిశోధన సంస్థల పెట్టుబడులను ఆకర్షిస్తోంది.మరోవైపు పుణె, ఢిల్లీ ఎన్‌సీటీ ప్రాంతంలో కూడా డేటా సెంటర్ల సామర్థ్యం పెరుగుతోంది. రెండో శ్రేణి నగరాల్లో విశాఖపట్నం, జామ్‌నగర్ భారీ గ్రీన్‌ఫీల్డ్ డేటా సెంటర్ ప్రాజెక్టులకు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని నివేదిక పేర్కొంది. ప్రభుత్వ ప్రోత్సాహక విధానాలు, సముద్రగర్భ కేబుల్ కనెక్టివిటీ ప్రణాళికలు ఇందుకు దోహదపడుతున్నాయని వెల్లడించింది.క్లౌడ్ సేవల వినియోగం పెరగడం, కృత్రిమ మేధ వినియోగం విస్తరించడం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదగడం వల్ల భారత్‌లో డేటా సెంటర్లకు డిమాండ్ మరింత పెరుగుతోందని నైట్ ఫ్రాంక్ ఇండియా అభిప్రాయపడింది. విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల విస్తరణ, వేగవంతమైన అనుమతులు ఉంటే రానున్న దశాబ్దంలో భారత్ ప్రపంచంలోనే కీలక డేటా సెంటర్ల కేంద్రంగా ఎదిగే అవకాశముందని పేర్కొంది.

## రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' పథకం



**మొదటిపేజీ తరువాయి -** వ్యవసాయ వ్యర్థాలకు డిమాండ్ పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి.సీబీజీ ఉత్పత్తిదారులకు స్థిరమైన మార్కెట్ కల్పించేందుకు ప్రత్యేక కొనుగోలు విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అలాగే సీబీజీకి ప్రతి ఎంఎంబీటీయూకు రూ.2,110 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. దీనివల్ల ఉత్పత్తిదారులకు దీర్ఘకాలిక ఆదాయ భరోసా లభించనుంది.కొత్తగా ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లకు రోజుకు ఒక టన్ను ఉత్పత్తి సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు మూలధన సాయం అందించనున్నారు. ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణకు కూడా ఈ సాయం వర్తిస్తుంది. ముడి పదార్థాల సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి కూడా ప్రోత్సాహం లభించనుంది.సీబీజీ ప్లాంట్లను గ్యాస్ పైప్‌లైన్లతో అనుసంధానించేందుకు అవసరమైన మౌలిక వసతులకు మద్దతు ఇవ్వనున్నారు. ఎంఎస్‌ఎంఈ ఆధారిత ప్రాజెక్టులకు రుణ హామీ పథకం కూడా అమలు చేయనున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది.

# ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 6 (వార్త వేకువ) :** అశ్వాపురం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో, గురువారం, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, మండల ఎంపీడీవో ముత్యాలరావు ప్రొఫెసర్, జయశంకర్, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ముత్యాల రావు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీ యమని కొనియాడారు. తెలంగాణ ఆవిర్భావం కోసం జయశంకర్, జీవితాంతం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి యువతకు స్ఫూర్తినిస్తాయని, వాటిని ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో ముత్యాల రావు, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సూపరెంటెంట్ పిచ్చేశ్వరరావు,యూడీసీ జయరాజు, రమేష్, అటెండర్, యూసుఫ్, కార్యాలయ సిబ్బంది రామకృష్ణ, మరియు గాదె వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో పుస్తకాలు, టెక్స్ట్‌బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





**భద్రాద్రి జిల్లా ఆగస్టు 6 (వార్త వేకువ) :** భద్రాచలం పట్టణంలో కూనవరం రోడ్డులోని జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం అందించిన పుస్తకాలు, టెక్స్ట్‌బుక్స్‌ను కళాశాల గ్రంథాలయంలో విద్యార్థులకు, గురువారం భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని, బాగా రాణించాలని, విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. రత్నకుమార్, వంశీ నాయక్, ఏ. వెంకటేశ్వరరావు, డి. సుధాకర్ రెడ్డి, గరుడాచలం, సంపత్ కుమార్, శ్రీనివాసరావు, పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి చిట్టిబాబు, కొప్పుల శ్రీను, యూత్ నాయకులు గాడి విజయ్, ఎండి సుభాని, గాడి రాజేష్, మాచినేని భాను, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్‌కు ఘన నివాళులు



**ఎల్.బి నగర్ నియోజకవర్గం ఆగస్టు6 (వార్త వేకువ) :** తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రముఖ విద్యావేత్త,ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మేధోబలంగా నిలిచిన ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితాంతం అంకితభావంతో కృషి చేశారని,ఆయన చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం,హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన అందించిన మేధోపరమైన మార్గదర్శకత్వం,త్యాగం,నిబద్ధత ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. జయశంకర్ సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,అందోజు సత్యంచారి,పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించారు.

## తెలంగాణ ఆత్మగౌరవ పోరాట పద నిర్దేశకుడు డాక్టర్ జయశంకర్

### ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు




**బడంగ్ పేట్ ఆగస్టు 6:(వార్త వేకువ) :** ప్రొఫెసర్ డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ పేరు వినగానే తెలంగాణ ఉద్యమ చరిత్ర, ఆత్మగౌరవం, నిస్వార్థ సేవ, ప్రజా చైతన్యం ఒకేసారి గుర్తుకు వస్తాయని బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు కొనియాడారు. గురువారం బడంగ్‌పేట్ డిగ్రీ కళాశాలలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో, విద్యారంగానికి అందించిన విశిష్ట కృషిలో జయశంకర్ మార్గదర్శకత్వం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి, విద్యలో రాణిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపు నిచ్చారు. కళాశాల చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమార్, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ రామరాజు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ ఎన్. జ్యోతి, క్రీడల సమన్వయకర్త నరసింహారాజు, అధ్యాపకులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ రేవతి, డాక్టర్ కిరణ్మయి, సురేష్, రోహిత్, విజయ శ్రీ, సుస్మిత తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో టీపీసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర స్థాయి సమావేశం

### హాజరైన ఏఐసీసీ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**బడంగ్ పేట్ ఆగస్టు 6: (వార్త వేకువ) :** కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) విచార్ విభాగ్ రాష్ట్ర స్థాయి పదాధికారుల సమావేశానికి ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి హాజరైనారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ చైర్మన్ కెప్టెన్ ప్రవీణ్ దావర్, వైస్ చైర్‌పర్సన్ ఎ.ఎల్. పుష్ప లక్ష్మణ స్వామి, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ విచార్ విభాగ్ చైర్మన్ శ్యామ్ మోహన్ అనంతుల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, కాంగ్రెస్ భావజాల విస్తరణ, ప్రజలతో మరింత సమన్వయం పెంచుకోవడం, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయికి చేర్చే కార్యాచరణపై నాయకులు విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సూచించిన ప్రతి కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ నాదర్‌గుల్ డివిజన్-57తో పాటు మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమ విధానాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది

### ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడే సమయం: ఏనుగు సుదర్శన్ రెడ్డి.

### మేడిపల్లి డివిజన్ లో బీజేపీ గెలుపు ఖాయం బి జే వై ఎం నాయకుడు బండారు పవన్ రెడ్డి.

**మేడిపల్లి, ఆగస్టు 06; (వార్త వేకువ) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి 9వ డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరై కార్యకర్తలు,నాయకులకు పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం దిశగా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలు, మెట్రో రైల్ విస్తరణ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతుల సమస్యలు, పేదలకు సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక కీలక అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ ప్రజలు ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా వాటిని పరిష్కరించే చిత్తశుద్ధి ప్రభుత్వానికి కనిపించడం లేదు అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, కార్యదర్శి జైపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గీతారామ్, జిల్లా నాయకులు పల్లె బాలరాజ్ గౌడ్ , మేడిపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, సుజాత రెడ్డి,నవ్య, డివిజన్ ఉపాధ్యక్షులు శేషగిరిరావు, మల్లారెడ్డి, వెంకటరెడ్డి, కార్యదర్శులు పవన్ గౌడ్, స్వప్న పార్టీ నాయకులు, యువ మోర్చా నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# తల్లిపాలు బిడ్డకు అమూల్యమైన వరం .బానోతు బులి



**తుర్కపల్లి ,ఆగస్టు 6 (వార్త వేకువ) :** తల్లిపాలు బిడ్డకు అమూల్యమైన వరమనే సర్పంచ్ బానోతు బులి వీరన్న నాయక్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో వాటి పాత్ర పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలపై తల్లులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రతి తల్లి తన బిడ్డకు జన్మించిన గంట లోనే తల్లి పాలు అందించాలని తొలి ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలే ఇవ్వడం ద్వారా చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగు తారని తెలిపారు ప్రభుత్వం నిర్వహిస్తున్న తల్లి , శిశు సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబం సభ్యులం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం నరేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ తునికి సులోచన, ఆశ బింగి అంబికా, మాధవి, గర్భిణీలు బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా విజయవంతం చేయాలి

### ఆదివాసి నాయకుల పిలుపు



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగస్టు 6 (వార్త వేకువ) :** ఆదివాసి 9 తెగల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ చుంచు రామకృష్ణ డి. ఇ ఆధ్వర్యంలో బూర్గంపాడు మండల జేఏసీ ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి సత్యనారాయణ ప్రతి ఆదివాసి గూడెంలలో జెండా ఎగరవేసి కొత్తగూడెం కేంద్రంలో జరిగే ఆదివాసి సాంస్కృతిక ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . సమావేశంలో ఆదివాసి పెద్దలు, ఉద్యోగస్తులు, సర్పంచులు, యువత పాల్గొని మండలంలోని ప్రతి ఆదివాసి గ్రామంలో ఆగస్టు 9న ఆదివాసి జెండాను ఘనంగా ఎగరవేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో ఆదివాసి నాయకులు పోడియం నరేందర్, ముసలమడుగు సర్పంచ్ పూణెం సురేందర్, మాజీ సర్పంచ్ కుర్సం వెంకన్న, నకిరేపేట మాజీ సర్పంచ్ చర్ప వెంకటేశ్వర్లు, కనితి దేవా , ప్రసాద్ సోంపల్లి మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, నకిరేపేట గ్రామ పెద్దలు తాటి సారయ్య, తాటి వెంకటేశ్వర్లు, గుండి బాలరాజు, కల్లూరి చలపతిరావు రామాపురం ,తాటి దానియేలు జిన్నగట్ట ,ఉద్యోగస్తులు మరియు పలువురు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

# తాండాలలో వెలుగులు నింపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### మెల్లగూడ గ్రామపంచాయతీలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో రెండు హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

### ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



**ఫరూక్ నగర్. ఆగస్టు 6 (వార్త వేకువ) :** ఫరూక్ నగర్ మండల పరిధిలోని మెల్లగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల కొంగగూడ మరియు కలోని తాండాలలో స్థానిక ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా,తన సొంత నిధులతో రెండు అత్యాధునిక హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు. తమ సమస్యను విని సొంత ఖర్చులతో లైట్లను ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి మెల్లగూడ గ్రామ పంచాయతీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిన్న బుధవారం రాత్రి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గ్రామస్తుల సమక్షంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంగారవినాయక్,ఉపసర్పంచ్ పాత్లావత్ రాజు,కౌన్సిలర్ రఘునాథ్ యాదవ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు పాపిరెడ్డి గూడ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి,వెంకన్నగూడ లక్ష్మణ్ నాయక్,ఇన్ముల్ నార్వ అజయ్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, మెల్లగూడ వార్డ్ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**తుర్కపల్లి ,ఆగస్టు 6 (వార్త వేకువ):** తుర్కపల్లి మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త అయిన తన జీవితాన్ని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అంకితం చేశారని అన్నారు. ఆయన ఆశయాలను సాధించడమే మన అందరి బాధ్యత అని అన్నారు .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పనగట్ల సుదర్శన్ గౌడ్ ,ఆడిటర్ రామ్ నర్సయ్య, డైరెక్టర్లు సత్యనారాయణ, హనుమంతు నాయక్, సింగం శ్రీనివాస్ ,రాజు ,రవి, వినోద్ నాయక్, మహేష్ గౌడ్ ,సంఘం సిబ్బంది, సీఈఓ లు నారా రమేష్, బోరెడ్డి జనార్దన్ రెడ్డి ,సిబ్బంది భాగ్యమ్మ, స్వామి, నాయకులు బాలకృష్ణ ,సుగ్రీవ చారి పాల్గొన్నారు

# పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలి




**తుర్కపల్లి ,ఆగస్టు 6 (వార్త వేకువ):** ఉపాధ్యాయుల పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో తుర్కపల్లి, వాసాలమర్రి ,వీరారెడ్డిపల్లి, గంధ మల్ల గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, మూడు సంవత్సరాల క్రితం ప్రకటించిన పి.ఆర్.సిని వెంటనే అమల్లోకి తేవాలని ,మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతకు పెంచేందుకు ధరలను అనుగుణంగా బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు .మహిళ టీచర్లకు ఇచ్చే చైల్డ్ కేర్ లీవ్ ను సర్వీస్ మొత్తం వాడుకునే వీలుగా ఫ్యామిలీకేర్ లీవ్ గా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు పి బిక్షమయ్య, యూటీఎఫ్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, అశోక్, గిరీష్ కుమార్ ,విశ్రాంత ఉపాధ్యాయులు ఇటికాల మల్లేశం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

# ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**తుర్కపల్లి ,ఆగస్టు 6 (వార్త వేకువ) :** తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శివ కృష్ణను మండల కాంగ్రెస్ నాయకులు గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ ,చొక్లా తండా సర్పంచ్ భూక్య రాజారాం నాయక్ ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ పని గట్ల సుదర్శన్ గౌడ్, డైరెక్టర్లు సత్యనారాయణ, బానోతు వినోద్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ జింకల ఎల్లేష్ యాదవ్ ,సీనియర్ నాయకులు పాంగల బాలకృష్ణ, సుగ్రీవ చారి పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయ సాధన నిజమైన నివాళి మలక సురేష్.




**ఖమ్మం ఆగస్టు 6 (వార్త వేకువ):** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సారుకు "ఆశ శ్వాస ధ్యాస తెలంగాణై " పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా తెలంగాణది " అనే వాక్యాలు సరిగ్గా సారికే సరిపోతాయని తెలంగాణ అశ్విత్వ సమాలోచన కేంద్రం టాస్క్ రాష్ట్ర కో కన్వీనర్ మలక సురేష్ అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఖమ్మంలోని స్థానిక కరెంట్ ఆఫీస్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనులు తెరిచిన వాటి నుంచి తుది శ్వాస వరకు జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన వీరుడు జయశంకర్ సార్ అని అన్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఉద్యమ జ్వాలను ఆరిపోనివ్వకుండా తన అక్షరాన్ని ఆలోచనలు స్ఫటికను ఉద్యమానికి ఆయుధాలుగా మలిచిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. మూడు దశల తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర చిర స్మరణీయమని ఫజల్ ఆలీ కమిటీ నుంచి శ్రీకృష్ణ కమిటీ వరకు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ఘనంగాలతో సహా వివరించి నివేదికల సమర్పించిన మహోపాధ్యాయుడని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వం పై ఎలాంటి దాడి జరిగినా తన మేదస్సుతో వాస్తవాలతో సమర్థంగా తిప్పి కొట్టిన వ్యక్తి జయశంకర్ సార్ అని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఉద్యమకారుడు అరవపల్లి విద్యాసాగర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేకల సుగుణ రావు బాబు నాయక్ డాక్టర్ ఆంజనేయులు దశరధరం బక్క సత్యనారాయణ బాసర హనుమంతరావు కామిశెట్టి శ్రీనివాస్ పుల్లయ్య చారి రేలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ ప్రత్యేక దృష్టి

**కోసిగి మండలంలో భూ సమస్యపై క్షేత్రస్థాయి నిజ నిర్ధారణ చేపట్టిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు**

**15 రోజుల్లో సమగ్ర ఏటీఆర్ సమర్పించాలని రెవెన్యూ, పోలీసు శాఖలకు ఆదేశాలు**

**రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం (దాసు)**



**కర్నూలు :** అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ ప్రత్యేక దృష్టి చేపట్టిందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం పేర్కొన్నారు.రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ గౌరవ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ ఆదేశాల మేరకు గురువారం కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం కోల్మాన్‌పేట గ్రామంలోని సర్వే నెంబర్లు 232/1, 232/2లో గల 3.92 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించి దాసరి సంగీతమ్మ సమర్పించిన ఫిర్యాదుపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం (దాసు) క్షేత్రస్థాయిలో నిజ నిర్ధారణ (ఫ్యాక్ట్ ఫైండింగ్) నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత భూమిని ప్రత్యక్షంగా పరిశీలించిన కమిషన్ సభ్యులు, రెవెన్యూ మరియు పోలీసు శాఖ అధికారుల నుంచి పూర్తి వివరాలను సేకరించారు. అలాగే బాధితురాలు, గ్రామ ప్రజలు మరియు సంబంధిత వ్యక్తుల వాదనలు, అభిప్రాయాలను తెలుసుకుని సంఘటనకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం (దాసు) మాట్లాడుతూ దాసరి సంగీతమ్మ సమర్పించిన ఫిర్యాదు ఆధారంగా గౌరవ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ .ఎస్. జవహర్ ఆదేశాల మేరకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ సభ్యునిగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించినట్లు తెలిపారు. పరిశీలనలో వెల్లడైన అంశాలు, సంబంధిత శాఖల అధికారులు సమర్పించిన వివరాలు, బాధితుల వాంగ్మూలాలు, క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని సమగ్ర నివేదిక రూపంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు సమర్పిస్తామని తెలిపారు. ఆ నివేదికను పరిశీలించిన అనంతరం గౌరవ ఛైర్మన్ తదుపరి చర్యలపై తగిన ఆదేశాలు జారీ చేస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ దళితుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, బాధితులకు న్యాయం జరిగేలా చట్టబద్ధమైన చర్యలు చేపట్టేందుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. భూ వివాదానికి సంబంధించిన పూర్తి వివరాలతో సమగ్ర చర్యల నివేదికను 15 రోజుల్లోగా రాష్ట్ర ఎస్సీ కమిషన్‌కు సమర్పించాలని రెవెన్యూ శాఖ మరియు పోలీసు శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నివేదిక అందిన అనంతరం కమిషన్ నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఆర్డీవో అరుణ దేవి, తహశీల్దార్ వేణు గోపాల్ శర్మ, సర్కిల్ ఇన్స్పెక్టర్ మంజునాథ్, బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి లక్ష్యం

**ఓర్వకల్ మండలం టిడిపి మండల అధ్యక్షులు దుగ్గుపాటి నాగిరెడ్డి**



**ఓర్వకల్లు :** తెలుగు దేశం పార్టీ ఉత్తర్వులు మేరకు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డిఆదేశాల మేరకు ఓర్వకల్ మండలం గుడుంబాయ్ తాండా గ్రామం, బూత్ నెం. 258 పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓర్వకల్ మండల టీడీపీ అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి తెలుగు దేశం పార్టీ నాయకులు , యూనిట్ ఇంచార్జుకాల్వ రజాక్ నారాయణ, అభి రామ్,గ్రామ నాయకులు గుండాల్ నాయక్, వెంకటేష్ నాయక్ బూత్ ఇంచార్జ్ మత్రు నాయక్, బాషా తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల్లో సానుకూల భావన పెంపొందించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కార్పొరేషన్ యంత్రాంగానికి అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన**

**విభాగాలు, అధికారుల మధ్య సమన్వయం కీలకం**



**కర్నూలు :** నగరపాలక సంస్థ ప్రజలకు అందిస్తున్న సేవలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులు, ఉద్యోగులకు సమగ్ర అవగాహన ఉండాలని, వాటిని ప్రజలకు సమర్థవంతంగా వివరించి సంస్థపై సానుకూల భావన పెంపొందేలా కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. గురువారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో విభాగాధిపతులు, అధికారులు, సిబ్బందికి నగరపాలక సంస్థ చేపడుతున్న అభివృద్ధి పనులు, వివిధ కార్యక్రమాల పురోగతిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మునుపెన్నడూ లేని విధంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఆదాయం పెంపుతో పాటు అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించడం, కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేయడం, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన పనిముట్లు, రక్షణ పరికరాలను పూర్తిస్థాయిలో అందించామన్నారు. ద్రవ, ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని, దశాబ్దాలుగా పేరుకు పోయిన చెత్తను బయో మైనింగ్ ద్వారా తొలగిస్తున్నామని, ఆ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఎన్‌క్యాప్ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని, బళ్లారి చౌరస్తా బైపాస్ పనులను వేగంగా పూర్తి చేశామని తెలిపారు. అలాగే పాత కల్లూరులో వక్కరవాగు సమీపం నుంచి మహావీర్ కాలనీ వరకు రహదారి అనుసంధానం, కిడ్స్ వరల్డ్ నుంచి కల్లూరు దర్వాజా వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆప్కాస్ ఉద్యోగులకు ప్రమాదాలు సంభవించిన సందర్భంలో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఉద్యోగుల వేతన ఖాతాలను యాక్సిస్ బ్యాంకుకు మార్చినట్లు వెల్లడించారు.విభాగాల మధ్య, అధికారుల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని, ప్రజలు ఏదైనా అంశంపై సమాచారం కోరినప్పుడు "తెలియదు", "మా పరిధిలో లేదు" అనే సమాధానాలు ఇవ్వకుండా, సంబంధిత సమాచారాన్ని అందించేలా వ్యవహరించాలని కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, అకౌంట్స్ ఆఫీసర్ రఘునందన్, ఏసీపీలు నాగరాజు, ఎస్. షబ్నం శాస్త్రి, మేనేజర్ జునైద్, ఆర్వోలు వాజిద్, క్రిస్టోఫర్, మంజూర్ బాషా, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వబుగ్గ ప్రిన్సిపల్ పై విచారణ



**ఓర్వకల్లు :** మండలంలోని కాల్వబుగ్గ ఏ పి అర్ ఎస్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు పై వచ్చిన అవినీతి ఆరోపణలపై గురువారం విచారణ చేపట్టారు. ఈ విచారణ లో అధికారులు ఆర్డీఎస్ కే రఘునాథ్, ఏవో కోటేశ్వరరావు, యు డి ఎస్ శ్రీనివాసరావు విచారణ జరిపారు. ప్రిన్సిపల్ ఆరోపణపై 28 అంశాలపై ఒక్కొక్కరినిగా పిలిపించి విచారణ జరిపారు. ముఖ్యంగా నాగ సుబ్బరాయుడు ఫిర్యాదును క్లుప్తంగా విచారణ చేపట్టారు వివిధ అంశాలపై ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపల్ ప్రసాద్ రావు పై విచారణ చేపట్టి నివేదికలు ఉన్నతాధికారులకు పంపనున్నట్లు అధికారులు తెలిపారు.

# అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనవద్దు...కమిషనర్ చల్లా ఓబులేసు

**19న నగరానికి 'రేరా' బృందం రాక**

**రియల్టర్లపై ప్లాట్ల బాధితులు ఫిర్యాదు చేసే అవకాశం**



**కర్నూలు :** నగర ప్రజలు అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని, సంబంధిత అనుమతులు, మౌలిక సదుపాయాలు అన్నింటినీ పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. వసతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయడం వల్ల భవిష్యత్తులో మౌలిక సదుపాయాల కల్పన కష్టతరమవుతుందని పేర్కొన్నారు. గురువారం ఆయన 28వ వార్డులోని 44వ జాతీయ రహదారి పక్కనున్న లక్ష్మి నివాసం, కల్పవృక్షం వెంచర్లను పరిశీలించారు. డిస్పోజల్ డ్రెయిన్ సమస్య పరిష్కారానికి అవసరమైన మార్గాన్ని సూచించి, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసే ముందు నగరపాలక సంస్థతో పాటు రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రేరా) అనుమతులు తప్పనిసరిగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. తక్కువ ధరకు వస్తున్నాయనే ప్రచారాన్ని నమ్మి అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. అటువంటి లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో అధిక మొత్తంలో అభివృద్ధి రుసుములు, ఇతర పన్నులు చెల్లించాల్సి రావడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కూడా కష్టతరమవుతుందని తెలిపారు.అదేవిధంగా ఈ నెల 19న రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ బృందం నగరానికి రానుందని తెలిపారు. రేరా అనుమతి పొందినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న రియల్టర్లపై ప్లాట్ల బాధితులు ఫిర్యాదులు చేసేందుకు ఇది ఒక సువర్ణావకాశమని పేర్కొన్నారు. అంతకన్నాముందు గాంధీ నగర్, చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీ లించి, వక్కెర వాగులో ఇటీవల చేపట్టిన స్వచ్ఛతను పరిశీలిం చారు. కార్యక్రమంలో డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎంజల్ ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల రెసిడెన్షియల్ ఫలితాలలో సత్తా చాటిన వివేకనంద ఇంగ్లీష్ మీడియం స్కూల్

**తెర్నేకల్ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 60 మంది విద్యార్థులు ఉత్తీర్ణత**

**విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యూ. కోటేష్**



**దేవనకొండ :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు గురుకుల రెసిడెన్షియల్ ఫలితాలలో 60 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు యూ. కోటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెర్నేకల్ గ్రామంలో మొట్టమొదటిగా గత 30 సంవత్సరాల కిందట వివేకనంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను స్థాపించడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీస్ సాఫ్ట్ వెర్ ఇంజనీర్ వివిధ రంగాలలో ఎంతోమంది విద్యార్థులు స్థిరపడ్డారని తెలిపారు. ఈ సంవత్సరంలో ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కూడా ఉన్నతమైన శిఖరాలను ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ప్రత్యేకంగా విద్యార్థులకు చదువుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సి.బెలగల్ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

**మహిళలపై జరిగే నేరాలపై తక్షణమే స్పందించాలి.**

**మహిళల భద్రత, బాల్యవివాహాల నిర్మూలనకు, సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.**



**కర్నూలు :** గురువారం సి.బెలగల్ పోలీసు స్టేషన్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, నమోదైన కేసులు, పెండింగ్ కేసుల పురోగతి, నిందితుల అరెస్టులు, దర్యాప్తు స్థితిగతులను సమీక్షించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.అలాగే ప్రాపర్టీ కేసులను త్వరితగతిన ఛేదించి రికవరీలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర సేవలు అందించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మహిళలపై జరిగే నేరాలపై తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అలాంటి ఘటనలను అడ్డుకోవాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడిన బాధితులకు సకాలంలో స్పందించి, నష్టపోయిన సొమ్ము తిరిగి పొందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ సైబర్ హెల్ప్‌లైన్ 1930 గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. కర్నూలు ఎస్పీ పాటు కోడుమూరు సీఐ తబ్రేజ్, సి.బెలగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో ఏటీఎం మోడల్ తో రైతులకు ఏడదంతా సిరులు

**కర్నూలు జిల్లా కలెక్టర్ ఎ. సిరి**



**దేవనకొండ :** మండల పరిధిలోని ఈదుల దేవరబండ గ్రామంలో రైతు బాబురావు ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన ఏ గ్రేడ్ మోడల్ డిఆర్పియం మోడల్ ను కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో సరికొత్త అధ్యయనం ఎనీ టైం మనీ (ఎటిఎం) నమూనాను పరిశీలించారు. భూములో ఏడాది పొడవున రకరకాలు కూరగాయలు పంటలు సాగు ద్వారా రైతులకు నిరంతరం ఆదాయం వస్తుందని ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతు సాధికార సంస్థ ద్వారా క్షేత్రస్థాయిలో రైతులతో ఏటీఎం సాగును చేపట్టి అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నారని ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధాకర్ రాముడు రాజేశ్వరమ్మ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం 3.0 పై న్యాయవాదులకు వన్ కే వాక్ కార్యక్రమము




**కర్నూలు :** సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, మధ్యవర్తిత్వం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు "3.0 వీవఃఅఫ్‌అశీఅ" కార్యక్రమంలో భాగంగా 1 కి.మీ. అవగాహన నడక కార్యక్రమం ను కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుంచి కార్యదర్శి మరియు జిల్లా మధ్యవర్తిత్వ సమన్వయకర్త బి. లీలా వెంకట శేషాద్రి మరియు శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు యం. వెంకట హరినాథ్ వారిచే నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా మధ్యవర్తులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, న్యాయ సేవా సంస్థ సభ్యులు పాల్గొని, మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను సామరస్యపూర్వకంగా, తక్కువ సమయంలో పరిష్కరించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. మధ్యవర్తిత్వం అనేది కోర్టు వెలుపల పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించే సమర్థవంతమైన ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానం అని, కుటుంబ, సివిల్, వాణిజ్య మరియు ఇతర అనేక వివాదాలను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకునేందుకు ఇది ఎంతో ఉపయో గకరమని కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలు మధ్యవర్తిత్వ సేవలను విస్తృతంగా వినియోగిం చుకోవాలని, కోర్టులపై పెరుగు తున్న వ్యాజ్యభారాన్ని తగ్గించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా మధ్యవర్తులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, మధ్యవర్తిత్వం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేయడంలో తమ వంతు సహకారాన్ని అందించారు.

# నవధాన్యాలు సాగు పీఎండీఎస్ విధానంతో రైతులకు అధిక దిగిబడులు

**ప్రకృతి వ్యవసాయ దేవనకొండ మండల అధికారి మురళి**

**కరివేముల గ్రామ వ్యవసాయ అధికారి ఛాయదేవి**



**దేవనకొండ :** మండల పరిధిలోని కరివేముల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ దేవనకొండ మండల అధికారి మురళి ఆధ్వర్యంలో రైతు ఫక్రుద్దీన్ పొలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రకృతి వ్యవసాయం లోని పిఎండిఎస్ విధానంలో ఎకర పొలంలో 27 రకాల పంటలను వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ దేవనకొండ మండల అధికారి మురళి కరివేముల గ్రామ అధికారి ఛాయదేవి మాట్లాడుతూ రైతులు పీఎండిఎస్ విధానంలో సాగు చేయుటవలన నేల గుల్లబారి వానపాములు వృద్ధి చెందుతాయి . పోషక విలువలతో కూడిన నవ ధ్యాన పంటలు పశువులకు పచ్చి మేతకు ఉపయోగపడతాయి అని తెలిపారు. ఏకకాలంలో బహుళ పంటలు వేయడం వలన అదనపు ఆదాయం ప్రధాన పంటల్లో కలుపు సమస్య నేల కోతకు గురి కాకుండా చేస్తుందని తెలిపారు. ప్రధాన పంటల దిగుబడులు పెరుగుతాయి నేలలో సేంద్రియ కార్బన్ శాతం పెరుగుతుంది మట్టిలో సూక్ష్మ జీవుల జీవో వైవిధ్యం ప్రధాన పంటలకు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎమ్టి రంగస్వామి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నరేంద్ర రాజేశ్వరమ్మ ఎనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ ఆదినారాయణమ్మ పాల్గొన్నారు.

# 2025 డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణ చేపట్టాలి

**మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**





**పత్తికొండ:** 2025 డీఎస్సీ నియామకాలపై సిబిఐ,విచారణ చేపట్టాలని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నా లుగు రోజుల పాటు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు గురువారం సంఘీ భావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ 2025 డీఎస్సీ నియామకాల ప్రక్రియలో చోటుచేసుకు న్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలు, అవకతవకలపై వెంటనే సీబీఐతో సమ గ్ర విచారణ జరిపించాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ డి మాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యో గ యువత భవిష్యత్తుతో ముడిపడి ఉ న్న అంశంపై ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి, వాస్తవాలను ప్రజల ముం దుకు తీసుకురావాలని కోరారు. డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణకు ప్ర భుత్వం సిద్ధపడకపోతే, ఈ వ్యవహారా నికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు వైఎ స్సార్‌సీపీ వారి పక్షాన నిలబడి పోరాటా న్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చ రించారు.పత్తికొండలో డీఎస్సీ నియా మకాలపై సమగ్ర విచారణ జరిపి బాధి త అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ అధిష్టానం ఆదేశా ల మేరకు నాలుగు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షల్లో డీఎస్సీలో నష్టపోయిన నిరుద్యోగ యు వతతో కలిసి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. కొడుకు చేసిన తప్పును వెనకేసుకుని రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు విజ్ఞతతో వ్యవహరించి,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌తో రాజీనామా చేయించాలని కంగాటి శ్రీదేవమ్మ డి మాండ్ చేశారు. పదవిలో ఉన్న మంత్రి తన శాఖకు సంబంధించిన ఆరోపణల పై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బా ధ్యత ఉందన్నారు.అదే విధంగా డిప్యూ టీ సీఎం పవన్ కళ్యాణ్ గారు నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయంపై నోరు విప్పి మాట్లాడాలని డిమాండ్ చేశారు. యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు,డీఎస్సీ నియామ కా లపై పూర్తి స్థాయి విచారణ జరిపించి అ ర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాల ని కోరారు నిరుద్యోగ యువత న్యాయం కోసం చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం అ ణచివేయాలని చూస్తే ఉద్యమాన్ని మ రింత ఉధృతం చేస్తామని హెచ్చరించా రు.డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ వారి పక్షాన నిలబ ఘడి పోరాటం కొనసాగిస్తుందని కంగా టి శ్రీదేవమ్మ స్పష్టం చేశారు.నిరుద్యోగు లకు న్యాయం చేయాలి డీఎస్సీ అక్రమా లపై సీబీఐ విచారణ జరపాలి.అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలి అని తె లియజేశారు.ఈ దీక్షలో పత్తికొండ ని యోజకవర్గ నాయకులు,మండల నా యకులు పాల్గొన్నారు.

# మా ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులివ్వండి

**కేంద్రమంత్రులకు సీఎం రేవంత్ రిక్వెస్ట్**

**కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**కేంద్రమంత్రులు సీఆర్ పాటిల్, భూపేందర్ యాదవ్‌లతో భేటీ**

**4 సాగు నీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి**

ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పాలమూరు-రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులపైనా వినతిపత్రం అందజేశారు. ఢిల్లీలో బుధవారం కేంద్రమంత్రులను కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి కీలకమైన ఈ ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు సహకరించాలని కోరారు. తెలంగాణకు సంబంధించిన ఐదు ముఖ్యమైన ప్రాజెక్టుల అనుమతుల విషయమై సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఇద్దరు కేంద్రమంత్రులను కలిసి చర్చించారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రులతో భేటీ అయిన సీఎం, వినతిపత్రాలు అందించారు. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు, పాలమూరు-రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమైన ప్రాజెక్టులకు వాటి నిర్మాణ పనులు ప్రారంభమైన తర్వాత కూడా పర్యావరణ అనుమతులివ్వడానికి వెసులుబాటు కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో



ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రాజెక్టుల అంశాన్ని కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. మా ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులివ్వండి కేంద్రమంత్రులకు సీఎం రేవంత్ రిక్వెస్ట్ .గతంలోనే ఒప్పందం కుదిరింది తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపు తెలంగాణకు అత్యవసరమని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ ప్రాజెక్టుకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని సీఆర్‌పాటిల్‌ను సీఎం కోరారు. దీనిపై తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాసిన లేఖ, ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జలశక్తి శాఖ పరిశీలనకు పంపిన విషయాన్ని పాటిల్ వద్ద ముఖ్యమంత్రి ప్రస్తావించగా, ఆ లేఖ అందిందని ఆయన అంగీకరించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. బ్యారేజీ నిర్మాణాన్ని 152 మీటర్ల ఎత్తు వరకు పెంచితే ఎదురయ్యే అంశాలపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం చేసిందని 148, 152 మీటర్ల ఎత్తున నిర్మించినా ముంపులో పెద్దగా ఏ సమస్య లేదని స్పష్టంగా రిపోర్టు ఇచ్చినట్లు తెలిపారు. ముంపునకు గురయ్యే భూభాగంలో 50 శాతం నదీ గర్భంలోనే ఉంటుందని 148 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారా కావాల్సినంత నీటిని ప్రాజెక్టులకు సరఫరా చేయలేమని తెలిపారు. అందువల్ల 150 నుంచి 152 మీటర్ల ఎత్తున నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని, దీనిపై సాధ్యమైనంత త్వరగా తెలంగాణ-మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయించాలని కోరారు. సాగునీటి వసతి ఏర్పడుతుంది ఈ ప్రాజెక్టు పూర్తయితే పూర్తిగా వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీటి వసతి సౌకర్యం వస్తుందని సీఎం వివరించారు. ఇందుకు సీఆర్ పాటిల్ స్పందిస్తూ దీనిపై మొదట కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ, మహారాష్ట్ర స్థాయి అధికారులతో చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. తర్వాత ఇరురాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టుపై రూ.36,437 కోట్లు, డిండిపై రూ.3,187 కోట్లు, సీతమ్మ సాగర్‌పై రూ.1,835 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ.1,350 కోట్లు ఖర్చు చేసిందని కేంద్ర మంత్రికి తెలిపారు. కేంద్రం అనుమతులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయి అంచనా వ్యయం పెరుగుతోందని సీఎం గుర్తు చేశారు.

# వైఎస్సార్సీపీ నేత మళ్ల విజయప్రసాద్ నివాసాల్లో ఈడీ సోదాలు కీలక పత్రాలు స్వాధీనం

**మళ్ల విజయప్రసాద్ నివాసాల్లో బుధవారం ఉదయం 6**

**గంటల నుంచి రాత్రి వరకు ఈడీ సోదాలు**

వైఎస్సార్సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ ఇళ్లలో సోదాలు నిర్వహించిన ఈడీ స్థిరచరాస్తుల పత్రాలను తనిఖీ చేసి కొన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. బుధవారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి వరకు సోదాలు కొనసాగాయి. వెల్ఫేర్ బిల్డింగ్స్ అండ్ ఎస్టేట్స్ సంస్థ పేరుతో ఆయన ఆర్థిక మోసానికి పాల్పడ్డారని కేసులు నమోదయ్యాయి. దీంతో ఈడీ అధికారులు ఏకకాలంలో హైదరాబాద్, విశాఖలోని ఆయన నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టారు. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో రెండు వాహనాల్లో బిహార్‌కు చెందిన ఆరుగురు అధికారులు సీతమ్మధార కెఆర్‌ఎం కాలనీలోని వైఎస్సార్సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే విజయ ప్రసాద్ ఇంట్లోకి ప్రవేశించారు. సోదాలు కొనసాగుతున్న సమయంలో ప్రధాన గేట్లు మూసివేశారు. భద్రతా సిబ్బందిని మోహరించారు. ఈడీ సోదాల సమయంలో విజయప్రసాద్ ఇంట్లో లేరు. బంధువులు మాత్రమే లోపల ఉన్నారు. అధికారులు ఇంట్లో కొన్ని రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. స్థిరచరాస్తుల పత్రాలను తనిఖీ చేసి కొన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇంటి ఆవరణలోని బెంజ్, దీవీఓ కార్ల డోర్లు తెరిచి వాటిలో కూడా తనిఖీలు చేశారు. చిట్‌ఫండ్, ఆర్థిక మోసం కేసుల్లో 2021లో ఒడిశా ఎకనమిక్ అఫెన్సెస్ వింగ్ విజయ ప్రసాద్‌ను అరెస్టు చేయగా, ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. ఇదే కేసుకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు, మనీలాండరింగ్ అంశాలపై ప్రస్తుతం ఈడీ విచారణ జరుపుతోంది. తమ సొమ్ములు ఇవ్వాలంటూ విశాఖలో విజయ ప్రసాద్ కార్యాలయం ఎదుట గతంలో బాధితులు ధర్నాలు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఏకకాలంలో: వెల్ఫేర్ బిల్డింగ్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా విజయప్రసాద్ 2007-2014 మధ్య కాలంలో అధిక లాభాలు వస్తాయంటూ ఆశచూపి భారీగా డిపాజిట్లు సేకరించారు. స్వర్ణవికాస్, ఎంఐఎస్, స్వర్ణలక్ష్మి వంటి స్కీంల పేరుతో వెల్‌ఫేర్ గ్రూపు ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసింది. ఈ డిపాజిట్లను మెచ్యూరిటీ తర్వాత తిరిగి చెల్లించకుండా చేతులెత్తేసింది. ఈ నేపథ్యంలో విశాఖలోనే నాలుగు పోలీసు స్టేషన్ల పరిధిలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వెల్ఫేర్ గ్రూపు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లోనూ కార్యకలాపాలు నిర్వహించింది. ఆ రాష్ట్రాల్లో డిపాజిట్లు, లావాదేవీలను సైతం ఇప్పటికే పరిశీలించారు. మొత్తంగా అన్ని రాష్ట్రాల్లో కలిపి అక్రమ డిపాజిట్లు 3 వేల కోట్లపైగానే సేకరించినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. వివిధ రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ ఏకకాలంలో హైదరాబాద్, విశాఖలోని ఆయన నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టింది. ఆయన స్థలంలోనే వైఎస్సార్సీపీ కార్యాలయం: కాంగ్రెస్ తరఫున 2009-2014లో విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయప్రసాద్ పనిచేశారు. అధికార అండతో బాధితుల ఫిర్యాదులపై విచారణల్లేకుండా అటకెక్కించారనే



ఆరోపణలున్నాయి. ఆ తర్వాత ఆయన వైఎ స్సార్సీపీలో చేరినా, 2014లో టికెట్టు ఇవ్వ లేదు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ తరఫున విశాఖ పశ్చిమ నియో జకవర్గ అభ్యర్థిగా బరి లోకి దిగి ఓటమి పాలయ్యారు. 2021లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆయన్ను ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించింది. 2024 నుంచి విశాఖ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. విజయప్రసాద్‌కు చెందిన స్థలంలోనే వైఎస్సార్సీపీ కార్యాలయం రేకుల షెడ్డులో కొనసాగుతోంది.

# పాతబస్తీకి మణిహారంలా స్టీలు బ్రిడ్జ్ నిర్మాణం

**త్వరలోనే అందుబాటులోకి రానున్న పైవంతెన**

**రోజూ లక్షన్నర వాహనాలు ప్రయోజనం**

**వాహనదారులకు కనీసం 20 నిమిషాల సమయం ఆదా**

**తక్కువ భూసేకరణతో స్టీల్ బ్రిడ్జి నిర్మాణం.సిగ్నల్ ఫ్రీ స్టీల్ బ్రిడ్జ్**

పాతబస్తీకి మణిహారంలా మరో పైవంతెన అందుబాటులోకి రానుంది. కొత్తగా చంచల్‌గూడ జైలు నుంచి ఒవైసీ ఆస్పత్రి కూడళ్ల మధ్య స్టీలు బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం దీనికి తుది మెరుగులు చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ జూపార్క్-ఆరాంఘర్ చౌరస్తా, మిథాని, చాంద్రాయణగుట్ట కూడళ్లపై పైవంతెనలు అందుబాటులోకి వచ్చాయి. కొత్త స్టీలు బ్రిడ్జి ఆగస్టు రెండో వారంలో ప్రారంభోత్సవం ఉంటుందని జీహెచ్‌ఎంసీ ముఖ్య ఇంజినీరు సహదేవ్ రత్నాకర్ పేర్కొన్నారు. రోజూ లక్షన్నర వాహనాల ప్రయోజనం ఈ పైవంతెన ద్వారా బడంగ్‌పేట్, ఆదిభట్ల నుంచి ఎంజీబీఎస్, ప్రధాన నగరంలోని ఇతర ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే వారికి సులభతరం కానుంది. వాహనదారులకు కనీసం 20 నిమిషాల సమయం ఆదా అవుతుందని జీహెచ్‌ఎంసీ ముఖ్య ఇంజినీరు తెలిపారు. దీని ద్వారా రోజూ లక్షన్నర వాహనాలు ప్రయోజనం పొందనున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పైవంతెనకు



సంబంధించిన రంగులు, వీధిలైట్లు, చివరి దశలోని ర్యాంపు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామన్నారు. అలాగే పెట్రోల్ వాడకం, వాతావరణ కాలుష్యం, వాహనదారుల్లో నెలకొనే ఆందోళన తగ్గనున్నాయని ఆయన వివరించారు. పాతబస్తీకి మణిహారంలా స్టీలు బ్రిడ్జ్ నిర్మాణంతక్కువ భూసేకరణతో స్టీల్ బ్రిడ్జి నిర్మాణం : సాధారణంగా చంపాపేట్, ఒవైసీ ఆస్పత్రి వద్దనున్న ఇన్నర్ రింగు రోడ్డుకు చేరుకోవాలంటే నల్గొండ క్రాస్ రోడ్డు వంతెన దిగి 3 కిలోమీటర్లు ప్రయాణించాలి. ఈ మధ్యలో 5 కూడళ్లు ఉంటాయి. అయితే మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారిని వందడుగుల మేర విస్తరించాలి. కానీ మత విశ్వాసాలతో ముడిపడిన నిర్మాణాలు, పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు, వ్యాపార కేంద్రాలున్నాయి. అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని తక్కువ భూసేకరణతో స్టీల్ బ్రిడ్జిని నిర్మించారు. సిగ్నల్ ఫ్రీ స్టీల్ బ్రిడ్జ్ ఈ పైవంతెన ద్వారా 30 నిమిషాల ప్రయాణ గమ్యాన్ని కేవలం 5 నిమిషాలకు తగ్గించారు. రహదారి మొత్తంలో ఎలాంటి సిగ్నల్ లేకుండా తీర్చిదిద్దుతున్నారు. మధ్యలో డౌన్ ర్యాంపు, అప్ ర్యాంపును నిర్మించారు. అంటే సైదాబాద్ కూడలిలో చంచల్‌గూడ నుంచి చంపాపేట్ వైపు వెళ్లే వాహనాల కోసం ఓ డౌన్ ర్యాంప్ నిర్మించారు. సైదాబాద్ నుంచి కూడలిలో పైవంతెన ఎక్కి చంచల్‌గూడ వైపు వెళ్లేందుకు మరో అప్ ర్యాంపును నిర్మించింది. మొత్తం పైవంతెన పొడవు 2.58 కిలోమీటర్లు, వెడల్పు నాలుగు లేన్లు ఉంటుంది. అధ్యయనం ప్రకారం 2015లో సంతోష్‌నగర్-సైదాబాద్ రహదారిపై ఒక రోజుకు 70,576 ప్రయాణించేవి. ప్రస్తుతం 1,50,000 వాహనాలు వెళ్తున్నాయి. 2035 నాటికి ఆ సంఖ్య 1,93,632 కానుంది. ప్రాజెక్ట్ వ్యయం విషయానికొస్తే మొత్తం రూ. 620 కోట్లు ఖర్చు చేశారు. అందులో నిర్మాణ వ్యయం రూ. 466.63 కోట్లు కాగా భూసేకరణ వ్యయం 153.37 కోట్లు అయ్యాయి.

# నేడు మంత్రివర్గం సమావేశం

**అమరావతిలోని ప్రాజెక్టులపై నేడు కేబినెట్‌లో చర్చ**

**సీఆర్డీఏ పరిధిలోని పలు కీలక ప్రాజెక్టులకు**

**ఆమోదం లభించే అవకాశం**

**క్వాంటమ్ వ్యాలీ కోసం రెండు టవర్ల నిర్మాణ**

**పనులను ఎల్ అండ్ టీకి అప్పగించే అవకాశం**

అమరావతి సచివాలయంలో నేడు జరగనున్న మంత్రివర్గ సమావేశంలో సీఆర్డీఏ పరిధిలోని పలు కీలక ప్రాజెక్టులకు ఆమోదం లభించనుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై, దాదాపు 30కి పైగా అజెండా అంశాలను చర్చించి ఆమోదం తెలపనుంది. అమరావతి అభివృద్ధి, సీఆర్డీఏ ప్రతిపాదనలు, భూ సమీకరణ, ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించిన కీలక రాష్ట్ర నిర్ణయాలపై ఈ సమావేశం దృష్టి సారిస్తుంది. చర్చించే ముఖ్యమైన అంశాలు రాజధాని అమరావతి అభివృద్ధి, కొత్త ప్రాజెక్టులు, భూ కేటాయింపులు, పలు సంక్షేమ, పరిపాలనా సంస్కరణలపై కేబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. అమరావతి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటైన 'అమరావతి ఐ' టెండర్లకు గతంలో బిడ్లు రాకపోవడంతో, తాజాగా మళ్లీ టెండర్లు పిలవాలని, గరిష్టంగా 10 ఎకరాల వరకు అదనపు భూమిని లీజు పద్ధతిలో కేటాయించేలా కొత్త ప్రతిపాదనను కేబినెట్ ముందుకు తెచ్చినట్లు సమాచారం. అమరావతి క్వాంటం వ్యాలీ కోసం రూ.1205 కోట్లతో 18 అంతస్తుల రెండు టవర్ల నిర్మాణ పనులను ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించేందుకు జ=ణాకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. అసెంబ్లీ, హైకోర్టు భవనాల అదనపు డిజైన్లు, కన్సల్టెన్సీ పనుల కోసం ఫోస్టర్ ం పార్ట్నర్స్ కన్సార్టియంకు సవరించిన పరిపాలనా అనుమతులతో మొత్తం వ్యయాన్ని రూ.206.60 కోట్లకు పెంచే అంశంపై చర్చించనున్నారు. రాజధానిలో వివిధ సంస్థలకు భూముల కేటాయింపుపై మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సుల అమలుకు ఆమోదం తెలిపే అవకాశం



ఉంది. భూ సమీకరణ పై ప్రత్యేక దృష్టి ల్యాండ్ పూలింగ్ రైతులకు వార్షిక యాన్యుటీ చెల్లింపుల కోసం ్హాాఖీజూ నుంచి తీసుకున్న రూ.300 కోట్ల రుణానికి మంత్రివర్గ ఆమోదం కోరనున్నారు. వైకుంఠపురం ఇనాం భూముల వివాద పరిష్కారంలో భాగంగా దేవాదాయ శాఖకు రూ.122.20 కోట్లు చెల్లించి, 244.39 ఎకరాల భూసమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోనున్నారు. విశాఖ వెలంపేట స్లమ్ పునరాభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా 177 పేద కుటుంబాలకు అదే ప్రాంతంలో బహుళ అంతస్తుల గృహాలు నిర్మించే 28.44 కోట్ల ్రూా ప్రాజెక్టుకు ప్రత్యేక సడలింపులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాభివృద్ధిని వేగవంతం చేసేందుకు భీమవరం, మార్కాపురం, నంద్యాలలో కొత్త ఖణాల ఏర్పాటుతో పాటు కొన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పేర్లు, పరిధుల మార్పులు, విలీనాల ప్రతిపాదనలు కేబినెట్ పరిశీలనలో ఉన్నాయి. పాదచారుల భద్రతే లక్ష్యంగా 'పాదచారుల భద్రత విధానం--2026'ను తీసుకువస్తూ సురక్షిత ఫుట్‌పాత్‌లు, రోడ్ సేఫ్టీ ఆడిట్లు నిర్వహించాలని నిర్ణయించనున్నట్లు సమాచారం. విద్యా, వైద్య, సేవా సంస్థలకు మున్సిపల్ భూముల లీజును 25 ఏళ్లకు మించి పునరుద్ధరించేలా చట్ట సవరణలకు కేబినెట్ ఆమోదం తెలపనున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ దిశా బిల్లు చట్ట సవరణపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చ జరగనుంది. అందులో భాగంగా చేపలు, రొయ్యల సాగు ఫారాలకు యూనిట్‌కు రూ.1.50 రాయితీపై, విద్యుత్ టారిఫ్‌ను 2026 జూన్ 1 నుంచి కొనసాగించే ప్రతిపాదనపై చర్చించనున్నారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణాల నిమిత్తం మోతడక గ్రామంలో 2,340 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ చేయడానికి, పల్నాడు జిల్లాలోని 244.39 ఎకరాల దేవాదాయ శాఖ ఇనామ్ భూములను జ=ణాా నిధులు 122 కోట్లతో సేకరించేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేయనుంది. రాజధానిలో 20 మెగావాట్ల డేటా సెంటర్లు, 20 ప్రాంతాల్లో 5+ సెల్ టవర్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచేందుకు మంత్రివర్గం అంగీకారం తెలపనుంది. ్రూా మోడల్‌లో రోప్ వే ప్రాజెక్టుల నిర్వహణకు కన్సల్టెంట్‌ను ఆహ్వానించడంతో పాటు, వినోద పర్యాటక రంగం అభివృద్ధికి అమరావతిలో 'లండన్ ఐ' నమూనా నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు అనుమతించనున్నారు. ఈ నెల మూడో వారంలో రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా సమావేశంలో ప్రాథమికంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది.

# ముగిసిన సీఐ నాగరాజు 7 రోజుల కస్టడీ

**500 ప్రశ్నలడిగినా మౌనమే సమాధానం.సాయికృష్ణ కేసులో సీఐ నాగరాజుకు**

**ముగిసిన ఏడో రోజుల విచారణ .విచారణ అనంతరం మధ్యాహ్నం కోర్టులో**

**హాజరుపరిచిన సిట్.దాదాపు 500 ప్రశ్నలకు మోనమే సమాధానం**



విజయవాడలోని కృష్ణలంకకు చెందిన సాయికృష్ణ మరణం కేసులో సీఐ నాగరాజు పోలీసు కస్టడీ ముగిసింది. ఏడు రోజుల పాటు సాగిన విచారణలో దర్యాప్తు బృందం దాదాపు 500 ప్రశ్నలు అడిగినప్పటికీ, ఆయన ఒక్క ప్రశ్నకు కూడా సూటిగా సమాధానం ఇవ్వలేదని సమాచారం. ముఖ్యంగా సీసీటీవీ ఫుటేజ్ మాయం కావడం, సాయికృష్ణ మృతదేహాన్ని తరలించడంపైనే విచారణ కేంద్రీకృతమైంది. సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వకపోవడంతో ఆయనను పదేపదే ప్రశ్నించారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు విచారణ జరిగింది. రోజుకు సగటున వంద ప్రశ్నలు అడిగినప్పటికీ, దర్యాప్తుకు ఉపయోగపడే ఎటువంటి సమాచారాన్ని కూడా ప్రత్యేక దర్యాప్తు బృందం రాబట్టలేకపోయింది. చివరి రోజైన బుధవారం నాడు, మధ్యాహ్నం 1 గంట వరకు సీఐని విచారించారు. ఆ తర్వాత ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి, రెండవ ఏజేఎంఎఫ్సీ కోర్టు ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ శ్రీకాంత్ నాగరాజును తన ఛాంబర్‌కు పిలిపించి పది నిమిషాల పాటు మాట్లాడారు. కస్టడీలో ఉన్నప్పుడు పోలీసులు తన పట్ల దురుసుగా ప్రవర్తించారా అని అడగగా, నాగరాజు లేదని సమాధానమిచ్చారు. అనంతరం నాగరాజును కోర్టు గదిలో హాజరుపరిచారు. విచారణ సందర్భంగా ఎస్ఐటీ అధికారులు ఆడియో, వీడియో రికార్డింగ్‌లు ఉన్న రెండు హార్డ్ డిస్క్‌లను, అలాగే విచారణ వివరాలను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించాలన్న మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, ఆయనను రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. జైలులో నాగరాజుకు కనీస సదుపాయాలు కల్పించడం లేదన్న ఆరోపణను నాగరాజు తరఫు న్యాయవాది సాంబయ్య కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సారీ చెప్పిన మహిళా న్యాయవాది: బుధవారం విజయవాడ నుంచి రాజమండ్రి జైలుకు బదిలీ కోసం ఎదురుచూస్తున్న సాయికృష్ణ మరణ కేసులో అరెస్టు, విచారణ ఎదుర్కొంటున్న సీఐ నాగరాజును, కోర్టు గది బయట మహిళా న్యాయవాది కృష్ణవేణి కలిశారు. 'క్షమించండి బ్రదర్, మీరు చెప్పింది నాకు అర్థం కాలేదు. ఈ విషయంలో మేము బీబీఏ మానవ హక్కుల కమిటీ తరఫున మీకు వ్యతిరేకంగా పోరాడాము. ఆ తర్వాతే మాకు అసలు కథ తెలిసింది. మీరు వెళ్లిపోయాక, కృష్ణలంక ప్రాంతంలో మళ్లీ గంజాయి బ్యాచ్‌లు తిరుగుతున్నాయి. మీరు సీఐగా ఉన్నప్పుడు వాళ్లను ఉక్కు పిడికిలితో అణచివేశారు' అని ఆమె కన్నీళ్లతో అన్నారు. ఈ క్రమంలో, సీఐ నాగరాజు న్యాయవాది కృష్ణవేణిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని, మీ ఆప్యాయతకు ధన్యవాదాలు తెలుపుతూ ముందుకు సాగారు. అసలు ఏం జరిగింది విజయవాడ కృష్ణలంకకు చెందిన సాయికృష్ణ కస్టడీ మరణం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కృష్ణలంక సీఐ నాగరాజు, మరికొందరు కలిసి సాయికృష్ణను చిత్రహింసలు పెట్టి చంపారని మృతుడి తల్లి విజయలక్ష్మి ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి సీఐ నాగరాజును సస్పెండ్ చేసింది. ఆ తర్వాత, కేసును త్వరగా పూర్తి చేసేందుకు సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం)ను ఏర్పాటు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన సిట్, సీఐ నాగరాజును అరెస్టు చేసింది. దీనితో పాటు, అతనికి సహకరించిన కానిస్టేబుళ్లు అశోక్, నానిలతో పాటు కృష్ణలంక క్రైమ్ కానిస్టేబుళ్లు బాబూరావు, సంబయ్యలను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపింది.

# 'అపోహలు వద్దు

**వెంబడి ఏ స్నాన ఘట్టంలో పుష్కర స్నానం ఆచరించినా పుణ్యం లభిస్తుంది'**

**భక్తుల్లో విశ్వాసాన్ని కల్పించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేయాలన్న సీఎస్ జి.సాయి ప్రసాద్**

**ఇకపై పుష్కరాల ఏర్పాట్లపై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష -2027 గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు**



రానున్న 2027 గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది. గోదావరి నది వెంబడి ఏ స్నాన ఘట్టంలోనైనా పుణ్యస్నానం ఆచరించవచ్చనే విస్తృత అవగాహనను కల్పించేలా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించింది. అందులో భాగంగా ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి.సాయి ప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. గోదావరి పుష్కరాలపై సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రవచన కర్తల సూచనలు, సలహాలు "స్నానం - దానం - పితృతర్పణం" వంటి నినాదంతో గోదావరి పుష్కరాల్లో రాష్ట్ర, దేశ, విదేశీ భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పుష్కర పుణ్య స్నానాలు ఆచరించే విధంగా తగిన కార్యాచరణ ఉండాలని సీఎస్ ఆదేశించారు. భక్తుల రద్దీ నిర్వహణ, స్నాన ఘట్టాల వారీగా తగిన ఏర్పాట్లు అవసరమన్నారు. వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు, ప్రముఖ స్వామీజీలు, ప్రముఖ ప్రవచన కర్తలను స్వయంగా కలిసి వారి సూచనలు, సలహాలను తీసుకుని పుష్కరాల సమర్థ నిర్వహణకు తోడ్పడాలని ఆదేశించారు. వారి సూచనలను, సలహాలను పుష్కరాల కమ్యూనికేషన్ ప్లాన్‌లో పొందుపరచాలన్నారు. వాహనం దిగిన తర్వాత ఆయా స్నాన ఘట్టాల వరకు ఎంత దూరం నడవాలనే దానిపై కూడా స్పష్టంగా బోర్డులు ఉండాలన్నారు. గోదావరి నది వెంబడి ఏ స్నాన ఘట్టంలోనైనా పుష్కర స్నానం చేసినా పుణ్యం వస్తుందని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వారిలో విశ్వాసాన్ని కలిగించాలని చెప్పారు. కేవలం పలానా స్నాన ఘట్టంలో స్నానం ఆచరిస్తేనే పుణ్యం వస్తుందనే అపోహను ప్రజల్లో తొలగించాలని సూచించారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం భక్తుల రద్దీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాల్లో లక్షల్లో తరలి వచ్చే భక్తుల క్రమబద్ధీకరణకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ప్రతిపాదించారు. గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారి, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీరపాండ్యన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ గత పుష్కరాలకు సుమారు 4.80 లక్షల మంది భక్తులు వచ్చారన్నారు. రానున్న పుష్కరాలకు ఆ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నారు. పోలవరం, ఏలూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ 6 జిల్లాల్లో రూ. 3,161 కోట్ల అంచనాలో 21 శాఖల ద్వారా 4,695 వివిధ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ. 60 కోట్ల పనులు మొదలయ్యాయని చెప్పారు. ఇకపై గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులు అందరితో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

# సీలింగ్ ఫ్యాన్ మొరాయిస్తోందా.. జెట్ స్పీడ్ లో తిరగాలంటే ఈ టిప్స్ ట్రై చేయండి



చలికాలంలో ఒక్క నెంబర్ ఫ్యాన్ స్పీడ్ కే చలి తట్టుకోలేం. అదే ఎండాకాలం వచ్చిందంటే ఫుల్ స్పీడ్ లో పెట్టినా గాలి ఆడదు. దీంతో సమ్మర్ సీజన్ మొత్తం చెమటలతోనే గడిచిపోతుంది. అయితే, ఈ సీలింగ్ ఫ్యాన్ ను ఒక్కసారి ముందే చెక్ చేసుకుంటే ఈ బాధలు తప్పుతాయి. మీ ఫ్యాన్ స్పీడ్ ను పెంచేందుకు ఈ టిప్స్ ట్రై చేస్తే సూపర్ ఫాస్ట్ గా తిరుగుతుంది. వేసవి వేడిలో సీలింగ్ ఫ్యాన్ నెమ్మదిగా తిరిగితే చల్లని గాలి అందక ఇబ్బంది పడతాం. అయితే, కొన్ని సులభమైన చిట్కాలతో ఫ్యాన్ వేగాన్ని పెంచి, గదిని చల్లగా మార్చవచ్చు. మీ ఫ్యాన్‌ను సూపర్ స్పీడ్‌తో తిరిగేలా చేసేయొచ్చు. అందుకు ఈ 8 టిప్స్ పనిచేస్తాయి. వీటిని సరిచేస్తే ఎంత పాత ఫ్యాన్ అయినా సూపర్ స్పీడ్ తో తిరగాల్సిందే. అవేంటో చూసేద్దాం..

### ఫ్యాన్ శుభ్రం చేయడం

ఫ్యాన్ రెక్కలపై దుమ్ము, ధూళి పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గుతుంది. ఫలితంగా, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఫ్యాన్‌ను ఆపి, రెక్కలను తడి గుడ్డతో తుడవాలి. రెక్కల రెండు వైపులా శుభ్రం చేయడం ముఖ్యం. అలాగే, ఫ్యాన్ మోటార్ దగ్గర ఉండే బేరింగ్‌లను కూడా శుభ్రపరచాలి. దీనివల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ సాఫీగా తిరుగుతుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఫ్యాన్‌ను శుభ్రం చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

### కెపాసిటర్ పరిశీలన

సీలింగ్ ఫ్యాన్ వేగాన్ని నియంత్రించే ముఖ్యమైన భాగం కెపాసిటర్. ఇది మోటార్‌కు అవసరమైన శక్తిని అందిస్తుంది. కెపాసిటర్ పాడైతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. కెపాసిటర్ సమస్యను గుర్తించడానికి, ఫ్యాన్ హమ్ చేస్తుందా లేదా చేతితో రెక్కలను తిప్పాల్సి వస్తుందా అని చూడాలి. అలాంటి సంకేతాలు కనిపిస్తే, ఎలక్ట్రీషియన్ సహాయంతో కెపాసిటర్‌ను మార్చాలి. కొత్త కెపాసిటర్ కొనేటప్పుడు, పాత కెపాసిటర్‌తో సమానమైన వోల్టేజ్, కెపాసిటెన్స్ ఉన్నది ఎంచుకోవాలి.

### బేరింగ్‌లకు లూబ్రికేషన్

ఫ్యాన్ మోటార్‌లోని బేరింగ్‌లు సాఫీగా తిరగడానికి సహాయపడతాయి. కాలక్రమేణా, ఈ బేరింగ్‌లు దుమ్ము, ధూళితో నిండి, రాపిడి పెరుగుతుంది. ఫలితంగా, ఫ్యాన్ వేగం తగ్గుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, బేరింగ్‌లను శుభ్రపరిచి, లూబ్రికేటింగ్ ఆయిల్ వేయాలి. లూబ్రికేషన్ వల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ వేగవంతంగా తిరుగుతుంది. అయితే, బేరింగ్‌లు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, వాటిని మార్చడం మంచిది.

### వోల్టేజ్ సరిచూసుకోవడం

ఫ్యాన్ వేగం వోల్టేజ్‌పై ఆధారపడి ఉంటుంది. ఇంట్లో వోల్టేజ్ తక్కువగా ఉంటే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఇంటి వైరింగ్‌ను ఎలక్ట్రీషియన్‌తో చెక్ చేయించాలి. అవసరమైతే, వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించడం మంచిది. సరైన వోల్టేజ్ అందితే, ఫ్యాన్ గరిష్ఠ వేగంతో తిరుగుతుంది.

### రిమోట్ కంట్రోల్ సమస్యలు

రిమోట్ కంట్రోల్ ఉన్న ఫ్యాన్‌లలో, రిమోట్ సిగ్నల్ ఇబ్బందులు లేదా బ్యాటరీ సమస్యల వల్ల వేగం తగ్గవచ్చు. రిమోట్ బ్యాటరీలను మార్చి, ఫ్యాన్‌కు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉపయోగించాలి. అలాగే, రిమోట్ సరిగ్గా పనిచేస్తుందో లేదో చెక్ చేయాలి. సమస్య కొనసాగితే, రిమోట్‌ను రీసెట్ చేయడం లేదా మార్చడం అవసరం.

### మోటార్ సమస్యలు

ఫ్యాన్ మోటార్‌లో దుమ్ము, ధూళి చేరడం వల్ల కూడా వేగం తగ్గవచ్చు. మోటార్‌ను శుభ్రపరిచి, లూబ్రికేషన్ చేస్తే సమస్య తొలగవచ్చు. అయితే, మోటార్ పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, దానిని మార్చడం లేదా కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. మోటార్ పరిమాణం ఫ్యాన్ రెక్కలకు సరిపడినది కాకపోతే కూడా వేగం తగ్గుతుంది. అందుకే, ఫ్యాన్ కొనేటప్పుడు మోటార్ సామర్థ్యాన్ని చెక్ చేయాలి.

ఫ్యాన్ రెక్కల సమతుల్యత

ఫ్యాన్ రెక్కలు సమతుల్యంగా లేకపోతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. రెక్కలు వంగిపోయాయా లేదా సరిగ్గా బిగించలేదా అని చూడాలి. అవసరమైతే, రెక్కలను సరిచేయడం లేదా మార్చడం మంచిది. సరైన పరిమాణంలో, బరువులో ఉన్న రెక్కలు ఫ్యాన్ వేగాన్ని పెంచుతాయి.

### కొత్త ఫ్యాన్ కొనుగోలు

పై దశలన్నీ పాటించినా ఫ్యాన్ వేగం పెరగకపోతే, కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. సాధారణంగా, సీలింగ్ ఫ్యాన్ 10-20 సంవత్సరాలు పనిచేస్తుంది. దాని జీవితకాలం ముగిస్తే, కొత్త ఫ్యాన్‌తో మంచి గాలి ప్రవాహాన్ని పొందవచ్చు. కొత్త ఫ్యాన్ కొనేటప్పుడు, గది పరిమాణానికి తగిన రెక్కల పరిమాణం, మోటార్ సామర్థ్యం, శక్తి సామర్థ్యం గలది ఎంచుకోవాలి.

# మే నెలలో టూర్ ప్లాన్ చేస్తున్నారా సమ్మర్లో ఈ బెస్ట్ ప్లేసెస్ మిస్సవ్వకండి





మే నెలలో భారతదేశంలోని ఈ గమ్యస్థానాలు చల్లని వాతావరణం, సుందరమైన ప్రకృతి దృశ్యాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఊటీ, కొడైకానల్, మున్నార్‌లలోని కొండల సౌందర్యం, కన్యాకుమారిలో సముద్ర సంగమం, యెలగిరిలో నిర్మానుష్య వాతావరణం ప్రతి పర్యాటకుడికీ విభిన్న అనుభవాలను పంచుతాయి. ఈ సమ్మర్ సెలవులను ఈ ప్రదేశాల్లో గడపడం ద్వారా మీరు ప్రకృతితో మమేకమై, మరపురాని జ్ఞాపకాలను సృష్టించుకోవచ్చు.

## 1.యెలగిరి, తమిళనాడు

తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

1.యెలగిరి, తమిళనాడు తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

## 2. కొడైకానల్, తమిళనాడు

తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

2. కొడైకానల్, తమిళనాడు తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

## కన్యాకుమారి, తమిళనాడు

భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది. కన్యాకుమారి, తమిళనాడు భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది.

**3 / 5**

## ఊటీ, తమిళనాడు

తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. డోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది. ఊటీ, తమిళనాడు తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. డోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది.

## 3. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్

డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి.



# జీవితాన్ని నాశనం చేసే ఒకే ఒక్క అలవాటు

## ఈ విషయాలపై సెల్ఫ్ కంట్రోల్ మీకుందా



సెల్ఫ్ కంట్రోల్ అనేది జీవితంలో అన్ని అంశాల్లో సమతుల్యతను తెస్తుంది. ఆరోగ్యం, మానసిక శాంతి, సామాజిక సంబంధాలు, విజయం కోసం కంట్రోల్ కీలకం. చిన్న మార్పులతో ఈ అలవాటును పెంపొందించుకోవడం దీర్ఘకాల సంతోషాన్ని అందిస్తుంది. ఒక్కసారి జీవితంపై ఈ పట్టు సాధించగలిగితే మీ లైఫ్ లో ఎన్నో మార్పులు చూడగలుగుతారు. ఇదే మీకు విజయాన్ని మరింత చేరువ చేస్తుంది. జీవితంలో ఆరోగ్యం, సంతోషం, విజయం సాధించడానికి అన్ని అంశాల్లో సెల్ఫ్ కంట్రోల్ అవసరమని నిపుణులు చెప్తున్నారు. నియంత్రణ లేని అలవాట్లు మీకుంటే అవి మీకు కొత్త సమస్యలను తెచ్చిపెడతాయని, సక్సెస్ నుంచి మరింత దూరం చేస్తాయని అంటున్నారు. మరి ఆ సెల్ఫ్ కంట్రోల్ పాటించాల్సిన విషయాలేంటో మీరూ తెలుసుకోండి.

### సెల్ఫ్ కంట్రోల్ ఎందుకు అవసరం..

సెల్ఫ్ కంట్రోల్ అంటే స్వీయ నియంత్రణ జీవన శైలిని సమతుల్యంగా ఉంచుతుంది. ఆహారం, వ్యాయామం, పని, వినోదం వంటి విషయాల్లో అతిగా చేయడం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదాహరణకు, అతిగా ఆహారం తీసుకోవడం ఊబకాయానికి, అతిగా పని చేయడం ఒత్తిడికి దారితీస్తుంది. ఏ విషయంలోనైనా కంట్రోల్‌తో ఉండటం దీర్ఘకాల శ్రేయస్సును అందిస్తుంది.

### శారీరక ఆరోగ్యంపై ప్రభావం

ఆహారంలో సెల్ఫ్ కంట్రోల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కేలరీలు, చక్కెర, కొవ్వు పదార్థాలను సమతుల్యంగా తీసుకోవడం బరువు నిర్వహణకు సహాయపడుతుంది. మద్యం, ధూమపానం వంటి అలవాట్లను నియంత్రించడం గుండె ఆరోగ్యం, కాలేయ పనితీరును కాపాడుతుంది. కంట్రోల్‌తో వ్యాయామం చేయడం శరీర దృఢత్వాన్ని పెంచుతుంది.

### మానసిక శాంతికి దోహదం

సెల్ఫ్ కంట్రోల్ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అతిగా ఆలోచించడం, పని ఒత్తిడి, సామాజిక మాధ్యమ వినియోగం మనసును అలసిపోయేలా చేస్తాయి. సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, విశ్రాంతికి ప్రాధాన్యం ఇవ్వడం మానసిక స్థిరత్వాన్ని అందిస్తుంది. ధ్యానం, యోగా వంటి అభ్యాసాలు మనసును శాంతపరుస్తాయి.

### సామాజిక సంబంధాల్లో కంట్రోల్

మాటలు, ప్రవర్తనలో కంట్రోల్‌తో ఉండటం సంబంధాలను బలపరుస్తుంది. అతిగా విమర్శించడం, ఆగ్రహం చూపడం సంబంధాలను దెబ్బతీస్తుంది. ఓపిక, సానుభూతితో సమతుల్యంగా వ్యవహరించడం గౌరవాన్ని సంపాదిస్తుంది. ఇతరులతో సమయం గడపడంలో కూడా కంట్రోల్ అవసరం.

### ఆచరణలో తీసుకోవలసిన స్టెప్స్

సెల్ఫ్ కంట్రోల్‌ను అలవాటు చేసుకోవడానికి చిన్న దశలు వేయండి. ఆహార భాగాలను నియంత్రించండి. పని, విశ్రాంతి కోసం సమయం కేటాయించండి. రోజువారీ లక్ష్యాలను వాస్తవికంగా నిర్దేశించండి. అతిగా ఖర్చు చేయడం, సమయం వృథా చేయడం తగ్గించండి. కంట్రోల్‌తో జీవన శైలిని సమతుల్యం చేయండి.

# గ్యాస్ అసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా ఉపశమనం కోసం ఈ యోగాసనాలు చేయండి



గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ఈ రోజుల్లో చాలా సాధారణ ఆరోగ్య సమస్యలుగా మారాయి. దీనికి కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు. అటువంటి పరిస్థితిలో కడుపు సంబంధిత సమస్యల నుంచి నివారణకు కొన్ని యోగా ఆసనాలు కూడా చేయవచ్చు. అవి ఏంటంటే.. నేటి బిజీ జీవనశైలిలో ప్రజలకు వ్యాయామం చేయడానికి చాలా తక్కువ సమయం దొరుకుతుంది. అంతేకాదు బయటి ఆహారం ఎక్కువగా తినడం, చెడు జీవనశైలి కారణంగా చాలా మందికి కడుపులో గ్యాస్, ఆమ్లత్వం లేదా మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఇటువంటి సమస్యల నుంచి బయటపడేందుకు బాధితులు రకరకాల మందులు తీసుకుంటారు. అనేక రకాల వంటింటి చిట్కాలను ట్రై చేస్తారు. అయితే ఎన్ని చేసినా కూడా ఒకొక్కసారి పెద్దగా ప్రభావం చూపించదు. మీరు కూడా ఈ కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే క్రమం తప్పకుండా యోగా సాధన చేయవచ్చు. ఇందుకు కొన్ని ఆసనాలు ఉన్నాయి.. వీటిని సాధన చేయడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని గురించి యోగా నిపుణుల సలహా తెలుసుకుందాం. వజ్రాసనం, నౌకాసనం, అర్ధ మత్స్యేంద్రాసనం, పవనముక్తాసనం, భుజంగాసనం ద్వారా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని యోగా నిపుణుడు డాక్టర్ సంపూర్ణ తెలిపారు. మీరు ఈ యోగాసనాలను ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా సాధన చేయాలి. కపాలభాతి, భస్త్రికా వంటి ప్రాణాయామం కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

### పూర్వీకుల మేధస్సుకి చిహ్నం ఈ 8 శివాలయాలు.. ఒకే రేఖాంశంపై నిర్మాణం

**నౌకాసనం:** నౌకాసన చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద మీ వీపుపై పడుకుని, మీ చేతులను మీ తొడల దగ్గర నేలపై ఉంచండి. శరీరాన్ని నిటారుగా .. వదులుగా ఉంచండి. దీని తరువాత శ్వాస తీసుకుంటూ, మీ తల, కాళ్ళు , మొత్తం శరీరాన్ని 30 నుండి 45 డిగ్రీల వరకు పైకి ఎత్తండి. శరీరాన్ని పడవ భంగిమలోకి తీసుకురావడానికి ప్రయత్నించండి. మీ పాదాల చీలమండలను మీ కళ్ళకు అనుగుణంగా తీసుకురండి. ఈ %ఎ%- ఆకారపు ఆకారంలో దాదాపు 20 నుంచి 30 సెకన్లు ఉండండి. నెమ్మదిగా గాలి వదిలి మీ సాధారణ స్థితికి తిరిగి చేరుకోండి.

**అర్ధ మత్స్యేంద్రాసనం:** అర్ధ మత్స్యేంద్రాసనము చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద కూర్చోండి. దీని తరువాత కుడి కాలును వంచి, ఎడమ కాలు కింద ఉంచండి. దీని తరువాత ఎడమ కాలును వంచి కుడి కాలు వైపు ఉంచండి. కుడి చేతితో ఎడమ కాలు మోకాలిని పట్టుకుని, ఎడమ చేతిని వెనుకకు ఉంచాలి. మీ మెడను మీ ఎడమ భుజం వైపుకు వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై మరొక వైపు పునరావృతం చేయండి.

**వజ్రాసనము**: వజ్రాసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిని చేయడానికి యోగా మ్యాట్ మీద మోకాళ్లపై కూర్చోండి. దీని తరువాత రెండు పాదాల బొటనవేళ్లను కలిపి, మడమలు పిరుదుల బయటి భాగాన్ని తాకే విధంగా కూర్చోవాలి. మెడ, వీపు, తలను నిటారుగా ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులను మోకాళ్లపై ఉంచండి. సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. దీని తరువాత నెమ్మదిగా గాలి పీల్చుకుని, వదలండి. మొదట్లో ఈ స్థితిలో 15 నుంచి 20 నిమిషాలు కూర్చుని, క్రమంగా సమయాన్ని పెంచుకోండి.

**పవన్ముక్తాసనం:** పవనముక్తసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఈ యోగాసనం చేయడానికి యోగా మ్యాట్‌పై నేరుగా పడుకోండి. దీని తరువాత, శ్వాస తీసుకుంటూ కాళ్ళను 90 డిగ్రీల వరకు పెంచండి. ఇప్పుడు గాలి వదులుతూ మీ కాళ్ళను వంచండి. మీ మోకాళ్ళను మీ ఛాతీ వరకు తీసుకురావడానికి ప్రయత్నించండి. దీని తరువాత అరచేతితో మోకాళ్ళను పట్టుకోండి. దీని తరువాత మీ తల పైకెత్తి, మీ నుదిటిని మీ మోకాళ్లకు తాకండి. ఇప్పుడు సాధారణంగా శ్వాస తీసుకోండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉన్న తర్వాత, మొదట తలను, తరువాత పాదాలను నేలపై ఉంచి తిరిగి మొదటి స్థానానికి వెళ్ళండి.

**భుజంగాసనము:** భుజంగాసనం జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉండటమే కాదు కడుపు కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఈ ఆసనం వేయడానికి యోగా మ్యాట్ బోర్లా పడుకొని రెండు కాళ్ళు దగ్గరగా ఉంచి నేలమీద ఆనించాలి. రెండు చేతులను ఛాతీకి దగ్గరగా నేలమీద ఉంచాలి. కొద్దిగా శ్వాస పీల్చి, తలపైకి ఎత్తి నడుమును వెనుకకు వీలైనంత వరకు వంచాలి.. ఆకాశం వైపు చూస్తున్నట్లుగా మీ మెడను వెనక్కి వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై నెమ్మదిగా మునుపటి స్థానానికి తిరిగి రండి.

# ఏఐని చీల్చి చెండాడుతున్న భారతీయులు

## దాని గురించి భారత్ అసలు భయపడటం లేదంటున్న వరల్డ్ బ్యాంక్



అభివృద్ధి చెందుతున్న దేశాల పురోగతికి, ఆర్థిక వృద్ధికి.. కృత్రిమ మేధ ఏ విధంగా ఒక వృద్ధి శక్తిగా మారగలదో ప్రపంచ బ్యాంకు తన 'ప్రపంచ అభివృద్ధి నివేదిక 2026' ద్వారా స్పష్టం చేసింది. సాధారణంగా ఒక దేశం సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి శతాబ్ద కాలం పడితే.. సరైన వ్యూహంతో ఏఐని వినియోగిస్తే అదే ప్రగతిని కేవలం ఒక దశాబ్దంలోనే అందుకోవడం సాధ్యమవుతుందని ఈ నివేదిక నొక్కి చెప్పింది. ధనిక, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఏఐ ప్రభావం భిన్నంగా ఉంటుంది. అధిక ఆదాయం ఉన్న దేశాలలో దాదాపు 14.2 శాతం ఉద్యోగాలు జెనరేటివ్ ఏఐ ఆధారిత ఆటోమేషన్ వల్ల ప్రమాదంలో పడే అవకాశం ఉండగా, అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆ ప్రమాదం కేవలం 4.5 శాతం మాత్రమేనని ప్రపంచ బ్యాంకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీనికి భిన్నంగా తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాలలో 16.2 శాతం ఉద్యోగాల ఉత్పాదకతను ఏఐ గణనీయంగా పెంచగలదు. అంటే అభివృద్ధి చెందుతున్న దేశాలు కార్మికులను తొలగించడంపై దృష్టి పెట్టకుండా, వారి పని సామర్థ్యాన్ని, నైపుణ్యాలను విస్తరించడానికి ఏఐని ఒక సాధనంగా ఉపయోగించుకోవచ్చు. ఈ సాంకేతిక విప్లవాన్ని అందుకోవడానికి పేద లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలు భారీ మోడళ్లను.. ఖరీదైన డేటా సెంటర్లను నిర్మించాల్సిన అవసరం లేదని ప్రపంచ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ ఇందర్మిత్ గిల్ అభిప్రాయపడ్డారు. తక్కువ ఖర్చుతో కూడిన చిన్న ఏఐ సాధనాలను స్థానిక భాషలు, అవసరాలకు అనుగుణంగా మలచుకోవడం ద్వారా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, న్యాయ సేవల వంటి రంగాలను సామాన్యులకు మరింత వేగంగా చేరువ చేయవచ్చు. అయితే ఈ అవకాశాలు దానంతట అవే లభించవని నివేదిక డైరెక్టర్ గౌరవ్ నాయర్ హెచ్చరించారు. ఏఐ ప్రయోజనాలను పూర్తిగా పొందడానికి నిరంతర విద్యుత్ సరఫరా, వేగవంతమైన ఇంటర్నెట్, నాణ్యమైన డేటా, పటిష్టమైన వ్యవస్థలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అత్యంత అవసరం. ఈ ప్రాథమిక వసతులు కొరవడితే, ఏఐ వల్ల అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల మధ్య వ్యత్యాసం తగ్గిపోవడానికి బదులు మరింత పెరిగే ప్రమాదం ఉంది. బదులు ఈ ఉద్యోగాలను నమ్ముకోండి.. మెటాలో 8 వేల మందిని పీకేసిన తర్వాత జుకర్ బర్గ్ సంచలన వ్యాఖ్యలు.. ఈ సవాళ్లను అధిగమించడానికి దేశాలు దశలవారీ విధానాన్ని అనుసరించాలి. ముందుగా అందుబాటులో ఉన్న ఏఐ పరికరాలను స్వీకరించి, వాటిని స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చుకున్న తర్వాతే సొంత ఏఐ నమూనాల నిర్మాణంలో పెట్టుబడులు పెట్టాలి. భారతదేశం విషయానికి వస్తే.. ఏఐ మానవుల స్థానాన్ని భర్తీ చేయడానికి కాదు, వారి సామర్థ్యాన్ని రెట్టింపు చేయడానికే ఉపయోగపడాలని భారత ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటికే భారత్‌లోని ఐదింట ఒక వంతు సంస్థలు ఏఐ సాంకేతికతలను ఉపయోగిస్తున్నాయి. సరైన రీతిలో, బాధ్యతాయుతంగా ఏఐని వినియోగిస్తే రాబోయే రెండు దశాబ్దాలలో వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారత్) లక్ష్యాన్ని సాధించడంలో ఏఐ ఒక అపురూపమైన శక్తిగా నిలుస్తుంది. భారతదేశం భయపడకపోవటానికి గల కారణాలు.. ప్రపంచ బ్యాంకు నివేదికలు, అంతర్జాతీయ విశ్లేషణల ప్రకారం.. కృత్రిమ మేధ విస్తరణ వల్ల తమ దేశంలో ఉద్యోగాలు పోతాయని లేదా వెనుక బడిపోతామని భారతదేశం భయ పడకపోవడానికి, పూర్తి ఆత్మవి శ్వాసంతో ఉండటానికి 4 ప్రధాన కారణాలు ఉన్నాయి. 1. ఆటోమేషన్ వల్ల ఉద్యోగ ముప్పు తక్కువగా ఉండటం పాశ్చాత్య, అధిక రాబడి ఉన్న ధనిక దేశాలలో ఏఐ ఆటోమేషన్ వల్ల 14.2% ఉద్యోగాలు ఊడిపోయే ప్రమాదం ఉంది. కానీ భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ ప్రమాదం కేవలం 4.5% మాత్రమే. భారత ఆర్థిక వ్యవస్థలో అత్యధిక ఉద్యోగాలు మానవ శ్రమ, సేవలు, క్షేత్రస్థాయి పనితో ముడిపడి ఉండటమే దీనికి కారణం. 2. ఉద్యోగాలను తీసివేయడం కాదు - నైపుణ్యాన్ని పెంచడం వరల్డ్ బ్యాంక్ తెలిపినట్లుగా, ఏఐ భారత్‌లో ఉద్యోగులను తొలగించడానికి కాకుండా, వారి ఉత్పాదకతను పెంచడానికి దోహదపడుతుంది. భారతదేశంలో దాదాపు 16.2% ఉద్యోగాలు ఏఐ వల్ల మరింత వేగంగా, సమర్థవంతంగా మారుతాయి. భారత ఐటీ మరియు సేవా రంగాలు ఏఐని ఒక భయంగా కాకుండా, ఒక 'ఉత్ప్రేరకం'గా భావిస్తున్నాయి. 3. భారీ పెట్టుబడులు అక్కర్లేని 'చిన్న ఏఐ' మోడల్ భారతదేశం భయపడకపోవడానికి మరో పెద్ద కారణం.. ఏఐ ప్రయోజనాలు పొందడానికి బిలియన్ల కొద్దీ డాలర్ల ఖర్చుతో కూడిన పెద్ద డేటా సెంటర్లు లేదా భారీ ఏఐ మోడళ్లు నిర్మించాల్సిన అవసరం లేదు. మన స్థానిక భాషలకు, మన స్థానిక అవసరాలకు తగినట్లుగా తక్కువ ఖర్చుతో కూడిన చిన్న ఏఐ సాధనాలను రూపొందించుకోవడం ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం, పాలనను కోట్లాది మందికి వేగంగా చేర్చవచ్చు. 4. ఒక శతాబ్దపు ప్రగతిని ఒకే దశాబ్దంలో సాధించే అవకాశం ఏఐ అనేది భారత్‌కు ఒక అరుదైన అవకాశాన్ని తెచ్చిపెట్టింది. సాంకేతికతను వేగంగా పుచ్చుకోవడంలో భారతీయులు ఎప్పుడూ ముందే ఉంటారు. డిజిటల్ ఇండియా, విప్లవంలాగే.. ఏఐని ఉపయోగిస్తూ గతంలో తరతరాలుగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించి, రాబోయే పదేళ్లలోనే అభివృద్ధి చెందిన దేశంగా మారవచ్చని భారత్ బలంగా నమ్ముతోంది.

# బెంగళూరు వాసులకు గుడ్ న్యూస్

## త్వరలో అందుబాటులోకి ఎక్స్ ప్రెస్ వే..



262 కిలోమీటర్ల పొడవైన బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో 90 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. తమిళనాడులోని అరక్కోణం నుంచి కాంచీపురం మధ్య ఉన్న 25.5 కిలోమీటర్ల మార్గం పూర్తి కావాల్సి ఉంది. ఇది కూడా త్వరలో పూర్తి చేయనున్నారు. దీంతో బెంగళూరు, చెన్నై వాసులకు ఈ ఎక్స్ ప్రెస్ వే అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఈ ఎక్స్ ప్రెస్ వేపై రాకపోకలు కొనసాగిస్తున్నారు. బెంగళూరు వైపు నుంచి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్‌లోని బైరెడ్డిపల్లి వరకు 96.7 కిలోమీటర్ల మార్గాన్ని పూర్తి చేసి వాహనాల రాకపోకలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. అలాగే 31 కిలోమీటర్ల బైరెడ్డిపల్లి-బంగారుపాలెం విభాగంలో 93 శాతం పనులు పూర్తయ్యాయి.ఆ తర్వాతి గుడిపాల వరకు ఉన్న 29 కిలోమీటర్ల మార్గంలో పూర్తి పనులు, వాలాజాపేట వరకు ఉన్న దాదాపు 24 కిలోమీటర్ల మార్గంలో 99 శాతం పనులు ,24.5 కిలోమీటర్ల వాలాజాపేట-అరక్కోణం విభాగంలో 98 శాతం పనులు పూర్తయ్యాయి. చివరి రెండు విభాగాల్లో మిగిలిన పనులు ఆగస్టు 31 నాటికి పూర్తవుతాయని కేంద్ర రహదారుల శాఖ పార్లమెంటుకు తెలిపింది. కాంచీపురం-శ్రీపెరంబదూర్ మధ్య ఉన్న 31 కిలోమీటర్ల మార్గంలో 90 శాతం పనులు పూర్తి చేసినప్పటికీ, అత్యంత కీలకమైన 25.5 కిలోమీటర్ల అరక్కోణం-కాంచీపురం ప్యాకేజీలో మాత్రం కేవలం 53 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. బెంగళూరులో భారీగా పెరుగుతున్న అద్దెలు.. దేశంలోనే ఇక్కడే ఎక్కువ భూసేకరణలో జాప్యం, విద్యుత్ వ్యవస్థల తరలింపు, ఎక్స్‌ట్రా హై-టెన్షన్ టవర్లు, రైల్వే పవర్ బ్లాక్‌ల మంజూరు, రైల్వే స్విచింగ్ పోస్ట్‌ల తరలింపు వంటి సమస్యల వల్ల తమిళనాడులోని ప్రాజెక్ట్ ప్యాకేజీలన్నీ నిలిచిపోయాయని తెలిపారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, తమిళనాడు ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ కు చెందిన టవర్ల తరలింపు మినహా మిగిలిన సమస్యలన్నీ పరిష్కారమయ్యాయని ఆయన చెప్పారు. అయితే కాంట్రాక్టర్‌కు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో అరక్కోణం-కాంచీపురం ప్యాకేజీ పనులు నిలిచిపోయాయి. నవంబర్ 10న కాంట్రాక్ట్ రద్దు నోటీసు జారీ చేసినప్పటికీ, కాంట్రాక్టర్ హైకోర్టు నుంచి స్టే ఉత్తర్వులను పొందారు. ఈ కేసులో కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. కాంట్రాక్టుదారుని మార్చేందుకు తమ హక్కును వినియోగించుకునే ప్రక్రియను ప్రధాన రుణదాతలు ప్రారంభించారని గడ్కరీ తెలిపారు. కోర్టు నుంచి అనుమతి అందిన తర్వాత ఆరు నెలల్లోగా ఈ ప్యాకేజీని పూర్తి చేస్తామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తెలిపారు. కాగా ఈ ఎక్స్ ప్రెస్ వే అందుబాటులోకి వస్తే కేవలం 3 గంటల్లోనే బెంగళూరు నుంచి చెన్నై చేరుకోవచ్చు. ఈ జాతీయ రహదారి వల్ల తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందన్నాయి. ఈ ఎక్స్ ప్రెస్ వేలో అందుబాటులోకి వచ్చిన రోడ్డుపై రాకపోకలు కొనసాగుతున్నాయి. ఓ వాహనదారుడు ఈ రహదారి గురించి సోషల్ మీడియా పోస్ట్ చేశారు. తాను బెంగళూరు (వైట్‌ఫీల్డ్)లో నివసిస్తున్నానని, తరచుగా చెన్నైలోని మైలాపూర్‌లో ఉన్న తన ఇంటికి ప్రయాణిస్తుంటానని చెప్పారు. బంధువులను కలవడానికి గత వారం చెన్నైకి వెళ్లినట్లు చెప్పారు. ఉదయం 4:45 గంటలకు ఇంటి నుంచి బయలుదేరినట్లు వివరించారు. గంటకు 115 కి.మీ వేగంతో ప్రయాణం చాలా సాఫీగా సాగిందని వివరించారు. బైరెడ్డిపల్లె నుంచి పలమనేరు వరకు ఉన్న 17 కి.మీ దూరం కొంత ట్రాఫిక్ ఉందన్నారు.

# ఎల్పీజీ, నేచురల్ గ్యాస్ వాడుతున్న వారికి షాక్



వంట గ్యాస్, నేచురల్ గ్యాస్ వాడుతున్న వారికి కేంద్రం షాక్ ఇచ్చే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. వంట గ్యాస్, నేచురల్ గ్యాస్ వాడుతున్న వారిపై సెస్ విధించే అవకాశాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ సెస్ విధిస్తే ఎల్పీజీ సిలిండర్ల ధరలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా ఇప్పటికే గృహ అవసర సిలిండర్లు, కమర్షియల్ సిలిండర్ల ధరలను పెంచారు. కొత్తగా సెస్ విధించండం వల్ల ధర మరింత పెరిగే అవకాశం ఉంది. అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా సరఫరాలో గ్యాస్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో దేశీయంగా సిలిండర్ల కొరత ఏర్పడింది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా ఉండేందుకు భారీ భారీ వ్యూహాత్మక ఇంధన నిల్వలను ఏర్పాటు చేయాలని కేంద్రం భావిస్తుందని వార్తలు వస్తున్నాయి. అందుకే గ్యాస్ వినియోగదారులపై సెస్ విధించాలని కేంద్రం భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఒక్కో గ్యాస్ కనెక్షన్ రూ.18 సెస్ విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందుకు సంబంధించి కేంద్రం సమాలోచనలు చేస్తోందని సమాచారం. ఒకవేళ ఈ ప్రతిపాదన అమలు చేస్తే ఎల్పిజీ సిలిండర్ పై అదనంగా దాదాపు రూ.18 భారం పడే అవకాశం ఉందని తెలుస్తోంది.ధరల అప్‌డేట్.. భారీగా తగ్గిన 19 కేజీ కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర.. కొత్త రేట్లు ఇవే.. ఎల్పీజీపై కిలోకు రూ.1.29 చొప్పున సెస్ విధించవచ్చని పెట్రోలియం మంత్రిత్వ శాఖ ప్రతిపాదన ప్రకారం తెలుస్తుందని వార్తలు వస్తున్నాయ. అంటే 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ పై సుమారు రూ.18 అదనపు భారం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక నేచురల్ గ్యాస్ పై ప్రతి స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ కు రూ.1.43 సెస్ విధించే అవకాశం ఉంది. వంట గ్యాస్, నేచురల్ గ్యాస్ వాడుతున్న వారిపై సెస్ విధించడం వల్ల కేంద్ర ప్రభుత్వానికి సంవత్సరానికి దాదాపుగా రూ.14వేల కోట్లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వచ్చే పదేళ్లలో రూ.4లక్షల 30వేల కోట్ల వ్యయంతో భారీ వ్యూహాత్మక ఇంధన నిల్వలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో ఎల్పీజీ, ఎల్ఎన్‌జీ, క్రూడ్ ఆయిల్ నిల్వల కోసం ప్రత్యేక స్టోరేజీ కేంద్రాలు నిర్మించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు ఇంధన నిల్వలను సిద్ధం ఉంచేందుకు ప్లాన్ చేస్తున్నారు. సెస్ ద్వారా వచ్చే డబ్బును ఎల్పీజీ, సహజ వాయువు నిల్వల మౌలిక వసతుల కోసం వినియోగించే అవకాశం ఉందని భావిస్తున్నారు. సెస్ ప్రతిపాదనపై ఇంకా కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఇంకా దీనికి ఆమోదం తెలపలేదని తెలుస్తోంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్

## ఊపిరి పీల్చుకున్న ఇన్వెస్టర్లు.ఈ రంగాల్లో జోష్



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప లాభాలతో ముగిశాయి. మార్కెట్ వర్గాల అంచనాలకు అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కీలకమైన రెపో రేటును 5.25 శాతం వద్ద యథాతథంగా ఉంచడంతో పాటు.. తన 'తటస్థ' విధాన వైఖరిని కొనసాగించింది. దీంతో పెట్టుబడిదారులు ఊపిరి పీల్చుకోవడమే కాకుండా.. మార్కెట్‌కు సానుకూల ఊతం లభించింది.కేంద్ర బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ వృద్ధి అంచనాను 6.7 శాతంగా సవరించింది. అదే సమయంలో రిటైల్ ద్రవ్యోల్బణం (సిపిఐ) అంచనాను 5.1 శాతం నుంచి 5 శాతానికి తగ్గించింది. ఆర్‌బిఐ విడుదల చేసిన ఈ సానుకూల గణాంకాలు దేశ ఆర్థిక వ్యవస్థపై, అలాగే ఇన్వెస్టర్ల విశ్వాసంపై బలమైన ప్రభావం చూపాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి.. నిఫ్టీ50 సూచీ 9.75 పాయింట్లు (0.04 శాతం) పెరిగి 24,624.65 వద్ద స్థిరపడింది. మరోవైపు బిఎస్ఇ సెన్సెక్స్ 152.05 పాయింట్లు (0.19 శాతం) వృద్ధితో 78,581.00 వద్ద ముగిసింది. ప్రధాన సూచీలు పరిమిత శ్రేణిలోనే రాణించినప్పటికీ.. విస్తృత మార్కెట్ మరింత మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇందులో నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.08 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 0.69 శాతం చొప్పున లాభపడటం విశేషం. రంగాల వారీగా పరిశీలిస్తే.. ఆటో, రియల్ ఎస్టేట్ రంగాలు అత్యధిక లాభాలను నమోదు చేశాయి. రాబోయే పండుగ సీజన్‌లో డిమాండ్ గణనీయంగా పెరుగుతుందనే అంచనాలు.. సులభమైన ఫైనాన్సింగ్ సదుపాయాలు ఈ రంగాల్లో కొనుగోళ్ల జోరును పెంచాయి. ఆర్‌బిఐ సానుకూల నిర్ణయాలతో మెటల్ (లోహ) రంగ స్టాక్‌లు కూడా మంచి పురోగతిని సాధించాయి. అయితే, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు తీవ్ర నష్టాలను చవిచూడటంతో మార్కెట్ ప్రారంభంలో పొందిన భారీ లాభాలు కొంతమేర తగ్గాయి. స్టాక్ మార్కెట్ టుడే.. ఆర్బీఐ ప్రకటనతో దూసుకుపోయిన సూచీలు.. ఇన్వెస్టర్లకు లాభాల పంట.. జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషణ ప్రకారం.. ఉదయం వేళ మార్కెట్లు ఆర్‌బిఐ నిర్ణయంతో బలమైన లాభాలతో ప్రారంభమైనప్పటికీ, పశ్చిమ ఆసియాలో మళ్లీ పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రతిబంధకంగా మారాయి. ఈ ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మళ్లీ పెరగడం పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేసి.. లాభాల స్వీకరణకు దారితీసింది. ఎస్‌బిఐ సెక్యూరిటీస్ రీసెర్చ్ హెడ్ సుదీప్ షా తెలిపిన వివరాల ప్రకారం.. రాబోయే ట్రేడింగ్ సెషన్లలో నిఫ్టీకి 24,720 - 24,750 స్థాయిలు బలమైన తక్షణ నిరోధం గా పనిచేస్తాయి. నిఫ్టీ ఈ స్థాయి దాటి పైన స్థిరపడితే స్వల్పకాలంలో 24,900, ఆ తర్వాత 25,050 వరకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ మార్కెట్‌లో నష్టాలు వస్తే, 24,530 - 24,500 శ్రేణి కీలక మద్దతుగా నిలుస్తుందని.. ఈ స్థాయిని కోల్పోతే మార్కెట్‌పై ఒత్తిడి మరిన్ని రోజులు కొనసాగవచ్చని ఆయన స్పష్టం చేశారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# బండికి ఇన్సూరెన్స్ లేకుంటే పెట్రోల్, డీజిల్ బంద్

## సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



ఇందుకోసం ఒక ప్రత్యేకంగా ఒక పైలట్ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేయాలని సూచించింది. ఈ విధానం సరిగా అమలు అయితే సరైన ఇన్సూరెన్స్ లేని వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధన విక్రయాలు నిలిచిపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా సుప్రీంకోర్టు మరికొన్ని సరికొత్త ప్రతిపాదనలను కూడా తెరపైకి తెచ్చింది. రహదారులపై ఉన్న ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను వాహన, ఇన్సూరెన్స్ డేటాబేస్‌లతో అనుసంధానించాలని ప్రభుత్వానికి సూచించింది. దీనివల్ల ఇన్సూరెన్స్ లేని వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించి ఈ-చలాన్లు జారీ చేయవచ్చని పేర్కొంది. అలాగే ట్రాఫిక్ పోలీసులకు మొబైల్ యాప్‌లు లేదా హ్యాండ్‌హెల్డ్ డివైజ్‌లను అందజేసి, తనిఖీల సమయంలో తక్షణమే బీమా వివరాలు పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. మరోవైపు కొత్త వాహనాల కొనుగోలుకు సంబంధించి కూడా కీలక ప్రతిపాదనలు చేసింది. కొత్త కార్లకు తప్పనిసరి చేసే మూడేళ్ల థర్డ్-పార్టీ ఇన్సూరెన్స్ కాలాన్ని నాలుగేళ్లకు, ద్విచక్ర వాహనాలకైతే ఐదేళ్ల నుంచి ఆరేళ్లకు పొడిగించాలని సుప్రీంకోర్టు సూచించింది. తొలి ఇన్స్యూరెన్స్ గడువు ముగిసిన తర్వాత చాలామంది రెన్యూవల్ చేయించుకోకుండా తిరుగుతున్నారని, దీనిని అరికట్టేందుకే ఈ చర్యలు తీసుకోవాలని ఈ20 పెట్రోల్ వాడుతున్నారా.. అయితే మీరు అవి మార్చాల్సిందే.. బంకుల్లో ఇంధన నిరాకరణ అనేది ప్రస్తుతం పైలట్ ప్రాజెక్ట్ దశలోనే ఉందని, దీని అమలుపై సంబంధిత అధికారులు త్వరలో కార్యాచరణ రూపొందించనున్నామని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఇదే సమయంలో హెల్మెంట్ లేకుండా పెట్రోల్ బంక్ ల్లో పెట్రోల్ కోసం వస్తున్న ద్విచక్ర వాహనదారులకు కూడా పెట్రోల్ పోయకూడదని డిమాండ్ కూడా ఉంది. ఈ నిబంధన తీసుకొస్తే ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ పెట్టుకుంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు. వాహనాల ఇన్సూరెన్స్ తో పాటు ఈ20 పెట్రోల్ పై కూడా చర్చ జరగాలని నెటిజన్లు కోరుతున్నారు. ఇథనాల్ కలిపిన పెట్రోల్ వల్ల బండ్లు దెబ్బతింటున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. దీనిపై కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు. 80 పెట్రోల్, 20 ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడడం వల్ల వాహన ఇంజన్లు దెబ్బతింటున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఏఐ ఉద్యోగాలు ఐటీలో ఊహించని బూమ్

## మీ కెరీర్ మారబోతోంది




సెమీకండక్టర్ చిప్ రంగాల్లో పెట్టుబడులు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఏఐ టెక్నాలజీని ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావాలంటే ఐటీ సేవల రంగమే కీలకమనే అభిప్రాయం టెక్ వర్గాల్లో బలపడుతోంది.ఈ కారణంగానే గత నెల రోజులుగా ఐటీ షేర్లు పుంజుకుంటున్నాయి. దీని ఫలితంగా భారత ఐటీ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కూడా పెరగడం మొదలైంది. ఏఐ టెక్నాలజీ విస్తరించినప్పటి నుంచి భారత ఐటీ సేవల రంగంలో నియామకాలు, ఉద్యోగుల సంఖ్య పెరుగుదల చాలా మందగించింది. అయితే, జులై నెలలో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయినట్లు స్పష్టమవుతోంది. ఏఐ ఇంజనీర్లు కోడింగ్ కాదు, ఈ స్కిల్స్ ఉంటేనే జాబ్! నౌకరీ జాబ్‌స్పీక్ ఇండెక్స్ డేటా ప్రకారం, జూన్ నెలలో ఐటీ సేవల రంగంలో నియామకాలు 3% తగ్గగా, జులైలో ఏకంగా 6% పెరిగాయి. అయితే, మొత్తం వైట్ కాలర్ ఉద్యోగాలను పరిగణనలోకి తీసుకుంటే, జులైలో వృద్ధి కేవలం 5% మాత్రమే నమోదైంది. ఇది జూన్‌లోని 6% వృద్ధితో పోలిస్తే తక్కువే. కార్పొరేట్ ఉద్యోగాలు మొత్తంగా తగ్గడం చూస్తుంటే.. ఏఐ, ఆటోమేషన్ కారణంగా ఉద్యోగుల అవసరం వేగంగా తగ్గుతోందని అర్థమవుతోంది. అదే సమయంలో, ఐటీ రంగంలో నమోదైన వృద్ధి.. ఈ రంగంలో కొత్త వ్యాపార అవకాశాల వల్ల మరిన్ని ఉద్యోగాలు పుట్టుకొస్తున్నాయని సూచిస్తోంది. చైనా చీప్ నమూనాలతో పెను ముప్పు..జాగ్రత్తగా లేకుంటే భారీ నష్టం తప్పదంటున్న జెఫరీస్.. జూన్ మాదిరిగానే జులైలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ రంగాల్లోనే అత్యధిక ఉద్యోగ అవకాశాలు నమోదయ్యాయి. ఈ రంగంలో నియామకాలు ఏకంగా 33% వృద్ధిని నమోదు చేశాయి. జూన్‌లో ఈ వృద్ధి 16%గా ఉండటం గమనార్హం. ఐటీ రంగం తిరిగి వృద్ధి బాట పట్టడంతో, దేశంలో ఫ్రెషర్స్‌కు కూడా మంచి రోజులు వస్తున్నాయి. జులై నెలలో ఫ్రెషర్ల కేటగిరీలో నియామకాలు 6% పెరిగాయని నౌకరీ తెలిపింది. ఇక జులైలో అత్యధిక నియామకాలు జరిపిన నగరాల జాబితాలో కోల్‌కతా 17% వృద్ధితో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత హైదరాబాద్ (16%), చెన్నై (11%), బెంగళూరు (8%) నగరాలు ఉన్నాయి.హెచ్‌సీఎల్ సంచలనం: ఐటీ ఉద్యోగులకు భవిష్యత్తు భద్రత అదేవిధంగా, టైర్-2 నగరాల్లో ఇండోర్ 10% వృద్ధితో మొదటి స్థానంలో ఉంది. దీని తర్వాత గౌహతి (9%), కోయంబత్తూర్ (7%), జైపూర్ (7%) నగరాలు ఉన్నాయి.

# వరుణ్ తేజ్ ఈసారి హిట్ కొట్టాల్సిందే



మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా, రితికా నాయక్‌తో కలిసి నటిస్తున్న చిత్రం కొరియన్ కనకరాజు. ఈ సినిమా వరుణ్ తేజ్ కెరీర్‌లో ఈసారి కొరియన్ కనకరాజు సినిమా అత్యంత కీలకంగా మారింది. వరుసగా వచ్చిన ఫ్లాపుల కారణంగా అతడి మార్కెట్ బాగా పడిపోయింది. మట్కా, ఆపరేషన్ వాలంటైన్, గాండీవధారి అర్జున వంటి సినిమాలు ఒక్కదాన్ని మించి ఇంకోటి ఫ్లాప్ కావడంతో వరుణ్ మార్కెట్ దెబ్బతింది. ఈ విషయాన్ని వరుణ్ తేజ్ స్వయంగా అంగీకరించాడు. అవన్నీ తనకు అనుభవాలుగా మిగిలాయని చెప్పాడు. ఇప్పుడు మాత్రం పరిస్థితులు కొంతవరకు అనుకూలంగా ఉన్నాయి. కొరియన్ కనకరాజు టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. దాంతో పాటు యూనిట్ చేసిన ప్రచారం ప్రేక్షకులకు విస్తృతంగా చేరింది. విడుదలకు ముందే సినిమాకు బజ్ రావడం కొంత వరకు వరుణ్ తేజ్‌కు అదృష్టమనే చెప్పాలి. ఈ సినిమా దర్శకుడికి కూడా ఇటీవల కాలంలో చెప్పుకోదగ్గ ట్రాక్ రికార్డు లేకపోవడంతో ఈ సినిమా విజయం అతనికి అత్యవసరం. ఇక ఈ చిత్ర హీరోయిన్ రితికా నాయక్ ఇప్పటికే హిట్‌ల మీద ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రధానంగా హీరో-దర్శకుడి భవిష్యత్తును నిర్ణయించనుంది. వరుణ్ తేజ్‌కు ఈసారి హిట్ తప్పనిసరి. బజ్, ప్రచారం, అంచనాలు అన్నీ కలిసొచ్చాయి. ఇప్పుడు ప్రేక్షకుల తీర్పే కీలకం. ఈ చిత్రం ఆగస్ట్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. కొరియా బ్యాక్ డ్రాప్‌లో హారర్ యాక్షన్ కామెడీగా ఈ సినిమా తెరకెక్కుతుంది. వరుణ్ ఇందులో రెండు డిఫరెంట్ పాత్రల్లో నటించాడు.

## నాన్‌స్టాప్ షెడ్యూల్‌లో 'ఫౌజీ'





అగ్ర కథానాయకుడు ప్రభాస్ ప్రస్తుతం 'స్పిరిట్' 'ఫౌజీ' చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఇటలీ విహారయాత్ర నుంచి తిరిగొచ్చిన ఆయన హైదరాబాద్‌లో జరుగుతున్న 'ఫౌజీ' షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. డిసెంబర్ 3న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరితగతిన ఈ సినిమా షూట్‌ను పూర్తి చేయాలనే ఆలోచనలో ప్రభాస్ ఉన్నారట. అందుకోసం ఆగస్ట్ నెల మొత్తాన్ని ఈ సినిమాకే కేటాయించారని తెలిసింది. తాజా షెడ్యూల్ నాన్‌స్టాప్‌గా జరుగుతుందని, ప్రభాస్‌పై కొన్ని యాక్షన్ ఘట్టాలతో పాటు కీలక సన్నివేశాలను తెరకెక్కించబోతున్నారని తెలిసింది. 1940 దశకం నాటి స్వాతంత్ర్య సంగ్రామం, రెండో ప్రపంచయుద్ధం తాలూకు ఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై భారీ హైప్‌ని క్రియేట్ చేశాయి. ఇమాన్వి, మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాణం: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, భూషణ్ కుమార్, రచన-దర్శకత్వం: హను రాఘవపూడి.

## కార్తి జోడీగా?

ప్రస్తుతం తమిళనాడు రాజకీయ పరిణామాలకు కథానాయిక త్రిష కేంద్రబిందువుగా మారింది. మరోవైపు ఆమె రాజకీయాల్లోకి రావాలంటూ అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతున్నది. అయితే ఈ విషయాలేవీ పట్టించుకోకుండా కొత్త సినిమా సన్నాహల్లో త్రిష బిజీగా ఉంది. తాజా సమాచారం ప్రకారం కార్తి జోడీగా ఈ భామ ఓ సినిమా చేయబోతున్నట్లు తెలిసింది. మోహన్‌రాజా దర్శకత్వంలో కార్తి కొత్త చిత్రాన్ని ఇటీవలే ప్రకటించారు. త్వరలో షూటింగ్ ప్రారంభంకానుంది. ఈ సినిమా కోసం కథానాయిక అన్వేషణలో ఉన్న చిత్రబృందం నయనతార, త్రిష పేర్లను ప్రముఖంగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. నయనతార ప్రస్తు తం వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఆమె డేట్స్ సర్దుబాటు అయ్యే అవకాశాలు లేవని అంటున్నారు. దాంతో ఈ సినిమాలో త్రిష ను నాయికగా ఖరారు చేయబోతున్నారని చెన్నై సినీ వర్గాల్లో వినిపిస్తున్న ది. 'పొన్నియన్ సెల్వ న్' చిత్రంలో కార్తి-త్రిష జోడీగా నటించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబినేషన్ అభిమానుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది.






## అజిత్ రేసింగ్ జర్నీపై డాక్యుమెంటరీ

తమిళ అగ్ర హీరో అజిత్‌కు మోటార్‌స్పోర్ట్స్‌లో మంచి ప్రావీణ్యం ఉన్న విషయం తెలిసిందే. ప్రొఫెషనల్ రేస్‌కార్ డ్రైవర్ అయిన అజిత్ ఇప్పటికే పలు అంతర్జాతీయ రేసింగ్ పోటీల్లో కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన రేసింగ్ జర్నీని ఆవిష్కరిస్తూ 'గ్లాడియేటర్స్' పేరుతో రూపొందించిన తాజా డాక్యుమెంటరీ త్వరలో థియేట్రికల్ రిలీజ్ కానుంది. బుధవారం ఈ విషయాన్ని వెల్లడిస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఏ.ఎల్.విజయ్ దర్శకత్వంలో అజిత్ సతీమణి షాలిని ఈ డాక్యుమెంటరీని నిర్మించారు. మోటార్‌స్పోర్ట్స్ ప్రయాణంలో అజిత్ ఎదుర్కొన్న సవాళ్లు, పట్టుదలతో లక్ష్యాలను ఛేదించిన సంఘటనలను ఈ డాక్యుమెంటరీలో చూపించామని, అజిత్ జీవితం తాలూకు మరో కోణాన్ని ఆవిష్కరిస్తూ స్ఫూర్తివంతంగా ఉంటుందని దర్శకుడు ఏ.ఎల్.విజయ్ పేర్కొన్నారు. ఈ డాక్యుమెంటరీకి జీవీ ప్రకాష్‌కుమార్ సంగీతాన్నందించారు. ప్రస్తుతం అజిత్ తన 64వ చిత్రంలో నటిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి 'డేర్‌డెవిల్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314